TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 9490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 63 శుక్రవారం, మార్చి 27, 2026, పేజీలు - 08 వెల : 4/-

### మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు

# పరిహారం



**అమరావతి, మార్చి 26:** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది సర్కార్. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మార్కాపురం మండలం రాయవరం సమీపంలో (గురువారం) తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 13 మంది చనిపోగా.. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### బీఆర్ఎస్ చేసిన అప్పుల భారాన్ని ఇంకా

# మోస్తున్నాం



**హైదరాబాద్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన (గురువారం) అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు.పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు రేవంత్. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని చెప్పారు రేవంత్ రెడ్డి.బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

# ఘోర బస్సు ప్రమాదం

### - 14 మంది ప్రయాణికులు సజీవదహనం

- ఏపీలోని మార్కాపురంలో ప్రైవేట్ బస్సు దగ్ధం
- 14 మంది సజీవదహనం
- ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ఉన్నారని సమాచారం
- హరికృష్ణ ట్రావెల్స్ బస్సుగా గుర్తించిన అధికారులు



**మార్కాపురం జిల్లా :** ఏపీలోని మార్కాపురం జిల్లాలో టిప్పర్‌ను ఢీకొని ప్రైవేట్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనమవ్వగా, 28 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినది గుర్తించారు.ఈ ప్రమాదంలో కోరుట్ల, జగిత్యాల ప్రాంతానికి చెందిన నలుగురు ఉన్నట్లు సమాచారం. జీవనోపాధి కోసం ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుతారీలు, కార్మికులు వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ పనులు చేస్తుంటారు. ఏపీలోని కనిగిరి, పామూరు వాసులు ఉన్నట్లు తెలిసింది. 3 అగ్నిమాపక యంత్రాలతో పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బస్సు, టిప్పర్ లారీ పూర్తిగా కాలిపోయాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా : మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్?లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధితులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ఇవ్వనున్నట్లు మోదీ స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి : మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆయన అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం తెలుసుకున్నారు.హరికృష్ణ ట్రావెల్స్?కు చెందిన ఈ బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి బయలుదేరి నెల్లూరుకు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### ఏప్రిల్ 2 నుంచి 'ఇంటిగ్రేటెడ్


# భూ భారతి పోర్టల్

**- ఇకపై ఒక్క'క్లిక్'తో సమగ్ర భూ వివరాలు**



**హైదరాబాద్ :** ఏప్రిల్ 2 నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో రెవిన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు ఎన్ఐసీ అధికారుల తో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు.భూ సంబంధిత సేవలన్నీ ఒకే చోట ధరణి పోర్టల్‌లోని చిక్కుముడులను విప్పే ఒందుకు ప్రభుత్వం భూభారతి పోర్టల్ రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ, సర్వే, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చిన పోర్టల్ అని తెలిపారు. ఇది భూలావాదేవీ వివరాలు పూర్తిగా కనిపించేలా పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు వివరించారు. నక్షాలు లేని 5 గ్రామాల్లో రీసర్వే చేసి భూధార్ నంబర్లు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేస్తున్నట వివరించారు.రిజిస్ట్రేషన్ నుంచి మ్యూటేషన్ వరకు అన్ని సేవలు ఒకే వేదికపై లభించనున్నాయన్నారు. పైలట్ దశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు సులభతర సేవలు, భూవివాదాల పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా ప్రభుత్వం చెబుతోంది.

## హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు బంద్.




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మద్యం ప్రియులకు పోలీసులు ఒక చేదు వార్త చెప్పారు. (మార్చి 27, శుక్రవారం) శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని నగర వ్యాప్తంగా మద్యం దుకాణాలను మూసి వేయాలని అధికారులు నిర్ణయించారు. భాగ్యనగరంలో భక్తిభావంతో జరిగే ఈ వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఎప్పటి నుంచి ఎప్పటి వరకు?హైదరాబాద్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. మార్చి 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల పరిధిలోని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మాత్రమే కాకుండా, స్టార్ హోటళ్లలోని బార్లను కూడా మూసివేయాలని స్పష్టం చేశారు. ఈ సమయాన్ని 'డ్రై డే'గా ప్రకటించినట్లు అధికారులు వెల్లడించారు.

## శ్రీరామ నవమి శోభాయాత్రకు భారీ భద్రత

### 3000 మంది పోలీసులతో బందోబస్తు



**హైదరాబాద్:** శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రకు నగర పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 3000 మంది పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్, గ్రే హౌండ్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ బలగాలు మోహరించనున్నాయి. శోభాయాత్ర మధ్యాహ్నం 1 గంటకు సీతారాం బాగ్ ఆలయం నుంచి ప్రారంభమవుతుంది. బోయిగూడా కమాన్, దూల్‌పేట్, జాలి హనుమాన్, పురానాపూల్, జుమ్మెరాత్ బజార్, చుడీబజార్, బేగంబజార్ ఛత్రి, సిద్ధంబర్ బజార్, పుట్లిబౌలి మార్గంగా హనుమాన్ టేక్డీ వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఈ శోభాయాత్ర కొనసాగనుంది.250 సీసీ కెమెరాలుయాత్రలో లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. మొత్తం 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. అదనంగా డ్రోన్ల ద్వారా కూడా యాత్రను నిరంతరం పర్యవేక్షించనున్నారు. పాతబస్తీలోని సున్నిత ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచారు. శాంతి భద్రతలతో పాటు జీహెచ్ఎంసీ ఇతర శాఖలతో కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.ట్రాఫిక్ ఆంక్షలుయాత్ర సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముఖ్యంగా పురానాపూల్, దూల్‌పేట్, బేగంబజార్, నాంపల్లి, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, సుల్తాన్ బజార్ ప్రాంతాల్లో వాహన రాకపోకలను పరిమితం చేశారు. పిక్‌పాకెట్, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్‌లు, షీ టీమ్‌లను ఏర్పాటు చేశారు.

### మహిళా కోటాలో సవరణలకు అంత

# తొందరెందుకు?



**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ కోటా (నారీ శక్తి వందన్ అధినియం) చట్టంలో సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకంత తొందరపడు తోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నిం చారు. ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు ఖర్గే గురువారం ఒక లేఖ శారు. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలో చేయనున్న సవరణలపై చర్చించేందు కు సమావేశం కావాలని కోరుతూ ప్రభుత్వం పంపిన లేఖ తనకు గురువారమే (మార్చి 26) అందిందని ఖర్గే తెలిపారు. దీనిపై కూలంకష మైన చర్చ కోసం ఏప్రిల్ 29 తర్వాత అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించమని సూచిస్తూ మార్చి 24నే విపక్ష పార్టీలు కేంద్రానికి ఒక లేఖను రాశాయని ఆయన గుర్తుచేశారు.ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాం"మహిళా రిజర్వేషన్ కోటాకు సంబంధించిన నారీ శక్తి వందన్ అధినియం అనేది ఒక రాజ్యాంగ సవరణ చట్టం. దానిలో మరిన్ని సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంతగా ఎందుకు తొందరపడుతోందో నాకైతే అర్థం కావడం లేదు. వాస్తవానికి ఈ చట్టానికి 30 నెలల క్రితమే పార్లమెంటు ఆమోదం లభించింది. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలోని నిబంధనలు, అమలు ప్రణాళికపై చర్చించేం దుకు వీలైనంత త్వరగా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరుతూ నేను 2026 మార్చి 16నే లేఖను రాశాను. ప్రభుత్వం నచ్చిన తేదీని సూచిస్తే, సమావేశం అవుదామని ఆనాడు చెప్పాను. ప్రస్తుతానికి విపక్ష పార్టీలన్నీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాయి. అందుకే ఎన్నికల ప్రచారం ముగిశాక, ఈ అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని మేం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం" అని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే పేర్కొన్నారు.

### దావోస్ ఒప్పందాలతో రూ.2.19 లక్షల కోట్ల

# పెట్టుబడులు తెచ్చాం



**హైదరాబాద్ :** దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై విపక్షాల విమర్శలకు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేక విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని హితవు పలికారు.ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబ డులు రావు : తన శాఖల్లో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఎంవోయూలు, పెట్టుబడులు, కంపెనీలపై వైట్ పేపర్ విడుదలకు సిద్ధమని, అవసరమైతే షార్ట్ డిస్కషన్‌కు కూడా వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు వరల్డ్ ఎకానమిక్ ఫోరం వంటి వేదికలు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కీలకమని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం లేకుండా ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావని, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరి చినప్పుడే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని అన్నారు.

# భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**డ్రోన్ కెమెరాలు,సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా**

**ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు**





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
శుక్రవారం నాడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం,శనివారం నాడు జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు,సీసీటీవీ లతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.భద్రాచల పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఒంటిపూట మాత్రమే నిర్వహించాలి

**-తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 26** రాష్ట్రంలోని ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలను కూడా పాఠశాలల మాదిరిగానే ఒంటిపూట మాత్రమే నిర్వహించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.6నుండి 14 ఏళ్ల పిల్లలకు ఒంటిపూట బడులు పెట్టి,అంతకంటే చిన్నవారైన 3 నుండి 5 ఏళ్ల అంగన్వాడీ పిల్లలకు రెండు పూటలు నిర్వహించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో అరకొర వసతుల కారణంగా పిల్లలు ఎండలను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని,వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎండ వేడికి భయపడి తల్లిదండ్రులు పిల్లలను రోజంతా కేంద్రాల్లో ఉంచడానికి ఇష్టపడక ముందే ఇళ్లకు తీసుకెళ్తున్నారని తెలిపారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి వెంటనే అంగన్వాడీలను ఒంటిపూట నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలి.కేంద్రాలలో పిల్లలకు చల్లటి మంచినీరు,మజ్జిగ సౌకర్యం కల్పించాలి.

# పాలకులు మారారు..దోపిడీ మారలేదు! భగత్ సింగ్ ఆశయాలను అంగడి సరుకు చేస్తారా?

**-సామ్రాజ్యవాద,మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్సిక రవి సమరశంఖం**

**-ఉరితాడును ముద్దాడిన వీరుల వారసత్వాన్ని అందిపుచ్చుకుందాం**

**-నిరుద్యోగ రక్కసిని తరిమికొట్టేందుకు యువతరం కదనరంగంలోకి రావాలి**

**-తెల్ల దొరలు పోయి..నల్ల దొరల పాలన సాగుతోంది-పివైఎల్ నిప్పులు**



**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 26**
నాడు బ్రిటీష్ తుపాకులకు ఎదురొడ్డి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్ల త్యాగాలను నేటి పాలకులు అంబానీ,అదానీల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నారు"అని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)జిల్లా కార్యదర్శి పర్సిక రవి నిప్పులు చెరిగారు.భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా ఇల్లందులో నిర్వహించిన సభలో ఆయన అత్యంత ఆవేశంగా ప్రసంగించారు.దేశం అంటే మట్టి కాదు..దేశం అంటే మనుషులు!కానీ నేడు మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాసిస్తోంది.చమురు,గ్యాస్,గనులు..చివరకు గాలిని కూడా అమ్మేసే దుస్థితికి ఈ దళారీ పాలకులు దిగజారారు.దేశ సంపద దోచుకుంటుంటే యువత మౌనంగా ఉండాలా?అని ప్రశ్నించారు.డిగ్రీలు పూర్తి చేసి కూలీ పనులకు వెళ్తున్న యువత ఆక్రోశం ప్రభుత్వాలకు వినబడటం లేదా?ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలతో ఓట్లు దండుకుని,గెలిచాక నిరుద్యోగుల గొంతు కోస్తున్న పాలకుల తాట తీయాల్సిన సమయం వచ్చింది.యువత మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి,అసలు సమస్యలైన కూడు,గూడు,గుడ్డను మరుగున పరుస్తున్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి.తమ ఆయుధ వ్యాపారం కోసం ఇరాన్,ఇరాక్ లాంటి దేశాలపై దాడులు చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని గడ్డపై అడుగు పెట్టనివ్వకూడదు.స్వేచ్ఛ కోసం భగత్ సింగ్ చిందించిన రక్తం సాక్షిగా..మరో స్వాతంత్ర్య పోరాటానికి యువతరం సిద్ధం కావాలి.ఈ నెల మార్చి 30న ఇల్లందు మండలం కొమరారంలో నిర్వహించే భారీ కాగడాల ప్రదర్శనను విజయవంతం చేసి,పాలకుల గుండెల్లో నిద్రపోవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యనగంటి లాజర్,అటికం శేఖర్,కోడెం రవి,పూనెం సమ్మయ్య,రావూరి ఉపేందర్ తదితరులు పాల్గొని పాలకులకు వ్యతిరేకంగా గళం విప్పారు.

# రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కంటి ఆపరేషన్ ల బ్రోచర్ విడుదల




**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
తెలంగాణ రాష్ట్రమంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిచే కంటి ఆపరేషన్ల బ్రోచర్ని రిలీజ్ చేపించిన ఆప్తాల్మిక్ వైద్యాధికారి జి.సంజీవరావు. సచివాలయం హైదరాబాద్ పొంగులేటి ఛాంబర్ లో కంటి ఆపరేషన్ల బ్రోచర్ రిలీజ్ చేశారు. ఖమ్మం జిల్లా,కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పారన్ సర్వీస్ డిప్యూటేషన్లో మణుగూరు ఏరియా హాస్పిటల్ కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారస్ తో వచ్చి 1628 మందికి కంటి ఆపరేషన్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్, వైద్య ఆరోగ్యశాఖ, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సంపూర్ణ సహకారంతో చేయించారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు గార్ల సంపూర్ణ సహకారంతో ఒక సంవత్సర కాలంలో 1628 కంటి ఆపరేషన్లు చేయించి రికార్డు సృష్టించడం జరిగింది.

# సాయిబాబా కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రంగం సిద్ధం

**- అన్నదానంతో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**

**-అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) వెల్లడి.**






**నమస్తే భారత్ షాద్ నగర్, మార్చి 26:**షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా కాలనీలో ఉన్న శివాలయ ప్రాంగణంలో, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) ఆధ్వర్యంలో వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధ్యక్షుడితోపాటు కమిటీ కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు కూడా తెలిపారు.
శుక్రవారం నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానప్రసాదం కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కళ్యాణోత్సవాన్ని తిలకించి, అనంతరం భోజన తాంబూలాలను స్వీకరించాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయకర్తగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షణ చేసినట్లు అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) పేర్కొన్నారు.మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందరూ ఆహ్వానితులేనని కమిటీ సభ్యులు తెలిపారు

# శ్రీరామ నవమి పండుగ సందర్భంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం







**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 26:**శ్రీరామ నవమి పండుగను దృష్టిలో ఉంచుకుని గురువారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఏసీపీఅధ్యక్షత వహించారు. షాద్ నగర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ మతాల ప్రతినిధులు, మత గురువులు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత పెద్దలు మరియు స్థానిక నాయకులు రామ నవమి పండుగను పరస్పర అవగాహనతో, ఐక్యతతో మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు అభిప్రాయపడ్డారు.ఏసీపీమాట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు. ఎవరైనా కావాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా లేదా మతభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడినా,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశాన్ని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, మత పెద్దలు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, స్నేహభావంతో, ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.


# శ్రీరామనవమి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ అంకిత్





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
రేపు నిర్వహించనున్న శ్రీరామనవమి మహోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లు మరియు ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిమిషానికో ప్రణాళిక (మినిట్ టు మినిట్ షెడ్యూల్) ప్రకారం అధికారులు సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగిన ప్రాంతం నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాలను, దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు నిర్వహించనున్న భూమి పూజా కార్యక్రమాన్ని, అనంతరం మిథిలా స్టేడియంలో జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.ముఖ్యంగా భక్తుల రద్దీ, వీఐపీ కదలికలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. అన్ని మార్గాల్లో బ్యారికేడ్లు, సెక్యూరిటీ చెక్‌పోస్టులు, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మిథిలా స్టేడియంలో ఎస్ఎల్ఆర్ (సెక్యూరిటీ లియాజన్ రివ్యూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వివిధ శాఖల అధికారులకు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు చేయాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు అధికారులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు పోలీసు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో శ్రీరామ నవమి వేడుకలకు సర్వం సిద్ధం:కోదండరామాలయ ముస్తాబు!



**నమస్తేభారత్:టేకులపల్లి, మార్చి 26** శ్రీరామ నవమి వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి కోదండరామాలయం సర్వం సిద్ధం కావడం విశేషం.ఈ వేడుకల ఏర్పాట్ల గురించి గొలియాతండ సర్పంచ్ లకవత్ నాకా నాయక్,టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ అందించిన వివరాల ప్రకారం విశేషాలు ఇలా ఉన్నాయి.శ్రీరామ నవమి పురస్కరించుకుని కోదండరామాలయాన్ని విద్యుత్ దీపాలతో,పూలతో ఎంతో శోభాయమానంగా ముస్తాబు చేశారు.లోక కళ్యాణం కోసం జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు,తాగునీరు మరియు ప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్‌లు తెలిపారు.భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా,క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకోవాలని మరియు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని తరించాలని వారు కోరారు.స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు.

# ప్రజలను మోసం చేయడానికే అమలు కాని హామీలిచ్చారా కాంగ్రెస్‌ను నిలదీసిన మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ బీసీ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం అసెంబ్లీలో పద్దు అంశంపై మాట్లాడారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం 9 ఏళ్లలో 45 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజ్యసభకు ఇద్దరు బీసీ బిడ్డలను పంపిందని అన్నారు.గురుకుల స్కూల్స్, మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటు బీఆర్ఎస్ ఘనతేనని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు ధర్నా చేస్తే అగ్రనాయకత్వం ఎందుకు హాజరు కాలేదని ఆరోపించారు.



ప్రజలను మోసం చేయడానికే అమలుకు సాధ్యం కాని హామీలిచ్చారా అంటూ నిలదీశారు. 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటే, బీసీ సబ్‌ప్లాన్ మీ చేతుల్లోనే ఉంది.బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్ల కేటాయింపు మీ పరిధిలోనే ఉంది కదా ? ఎందుకు అమలు చేయడం లేదని ఎమ్మెల్యే తలసాని ప్రశ్నించారు.అంబేద్కర్ కల్పించిన హక్కుల కోసం పోరాడతామని అన్నారు. రాష్ట్రంలో కులగణన పారదర్శకంగా జరపలేదపి. బీసీ కమిషన్ రిపోర్ట్ నేటి వరకు పబ్లిక్ డొమెన్‌లో ఎందుకు పెట్టలేదని అన్నారు.ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కేటాయింపులు, ఖర్చులకు పొంతనలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యకు ఒకొక్కరికి 20 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించామని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీఅంబర్స్ మెంట్ ఇంకా చెల్లించలేదని విమర్శించారు. ఎంతో చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ చాన్సలర్‌గా యాదవ్‌ను కేసీఆర్ నియమించారని తెలిపారు. బీసీ ప్రయివేట్ బిల్లును కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఎందుకు పెట్టలేదని నిలదీశారు


## మహాత్మాగాంధీ యూనివర్సిటీలో తీవ్ర నీటి సంక్షోభం ..ఆందోళన చేపట్టిన విద్యార్థులు

హైదరాబాద్ : నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో తీవ్ర నీటి సంక్షోభం నెలకొంది. గత నెల రోజులుగా హాస్టళ్లలో నీటి సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమ సమస్యను పట్టించుకునే పరిస్థితి లేదని విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో నీళ్లు లేకపోవడంతో స్నానాలు చేసేందుకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే సమస్య పరిష్కరించాలని గురువారం తెల్లవారుజామున విద్యార్థులు హాస్టల్ వద్ద ఆందోళన చేపట్టారు.దీంతో స్పందించిన అధికారులు ట్యాంకర్ ద్వారా నీటిని సంఫరా చేయించారు. అయితే హాస్టల్ గదుల్లో నీళ్లు లేకపోవడంతో ఆరుబయటే విద్యార్థులు



స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణాలకు నీటిని మళ్లించడం వల్లే ఈ సమస్య తలెత్తిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల అవసరాలను పక్కనపెట్టి నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం అన్యాయమన్నారు.

## ప్రారంభమైన కాళేశ్వరం ఎత్తిపోతలు తెలంగాణ నీటి అవసరాలను తీర్చేది కాళేశ్వరం ప్రాజెక్టేనని మరోమారు తేటతెల్లమైంది



ధర్మారం : తెలంగాణ నీటి అవసరాలను తీర్చేది కాళేశ్వరం ప్రాజెక్టేనని మరోమారు తేటతెల్లమైంది. కాళేశ్వరం లింక్ -2 కు అనుబంధంగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గోదావరి జలాల ఎత్తిపోతలు గురువారం ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం లోని నంది పంప్ హౌస్ లో 2,3 మోటార్లను నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు నీటిని విడుదల చేశారు. ఒక్కో మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున 6,300 క్యూసెక్కుల నీరు నంది రిజర్వాయర్ లోకి ఎత్తి పోస్తున్నారు.తెలంగాణ పర్యాటకంరిజర్వాయర్ నుంచి అదే పరిమాణంలో కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గాయత్రి పంప్ హౌస్ కు జంట సొరంగాల ద్వారా జలాలు తరలి వెళ్తున్నాయి. గాయత్రి పంప్ హౌస్ నుంచి వరద కాలువకు నీటిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడు రోజులపాటు ఈ జలాల తరలింపు ఉంటుందని అధికారులు వివరించారు. ఉదయం 9 గంటల తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కింద 21వ ప్యాకేజ్ పనులను పూర్తి చేసి సాగు నీరందించాలి : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా 21 ప్యాకేజ్ పనులను పూర్తి చేసి సాగు వెంటనే సాగు నీరందించాలని మాజీ మంత్రి, నిజామాబాద్ జిల్లా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శాసన సభ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో బాల్కొండ నియోజకవర్గం ఇరిగేషన్ శాఖకు సంబంధించి ప్యాకెజ్ 21 , చిట్టాపూర్, ఫత్తేపూర్, సుర్బిర్యాల్ లిఫ్ట్ సమస్యలను లేవనెత్తారు.ఈ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం 4,800 కోట్ల రూపాయలు కేటాయించగా, ఇప్పటికే 3,300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 70 శాతం పనులు పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన 30శాతం పనులు పూర్తి చేస్తే 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని సూచి ంచారు. ఇందులోనే భాగమైన మెట్‌పల్లి సెగ్మెంట్ ప్యాకేజీ 21 ఏ లోనే బాల్కొండ నియోజకవర్గంలో 70వేల ఎకరాలు, నిజామాబాద్ రూరల్ జక్రాన్ పల్లి మండలంలో 29వేల ఎకరాలు, కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి, ఇబ్రహీపట్నం ప్రాంతంలో 19వేల ఎకరాలు, ఆర్మూర్, మాక్లూర్ లో 5వేలు ఎకరాలు మొత్తంగా సుమారు 1.20 లక్షల ఎకరాలు ఉంటుందని వివరించారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వల్ల మెట్‌పల్లి సెగ్మెంట్ పనుల్లో హెడ్ వర్క్స్, పంపు హౌజ్, మెయిన్ పైప్ లైన్ పూర్తి అయ్యి దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, కేవలం మరో రూ. 500 కోట్లు ఖర్చు చేస్తే 1.20 లక్షల ఎకరాలకు 3 నుంచి 6 నెలల్లో నీరు అందించవచ్చని సూచించారు. మరో వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే మిగతా 80వేల ఎకరాలకు సాగున్నీరు అందించవచ్చని వెల్లడించారు. ఆర్మూర్, బాల్కొండ నియోజక వర్గాలకు సంబదించిన చిట్టాపూర్-ఫతేపూర్-సుర్బిర్యాల్



లిఫ్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గత రెండున్నర ఏళ్లుగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపో యాయని , తక్కువ ఖర్చుతోనే ఒక్క ఎకరానికి సాగునీరు అందించే అవకాశం ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉందని తక్షణమే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు విడుదల చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిని పలుసార్లు కలిసి విన్నవించడమే కాకుండా గత అసెంబ్లీ సమావేశాల్లో ఇదే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పనుల్లో ఇప్పటికి ఎలాంటి కదలిక లేదని ఆరోపి ంచారు. ఇప్పటికైనా ప్రభుత్వం పనుల్లో వేగం పెంచి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.

# వరంగల్ లో ఆ పోలీస్ స్టేషన్ అంతే.. ఎస్సైపై సస్పెన్షన్ వేటు

వరంగల్:ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు ఆ పనిని సక్సెస్ ఫుల్ గా నిర్వహిస్తే ప్రజా జీవితం ప్రశాంతంగా ముందుకు సాగుతుంది. అలాకాకుండా రక్షించాల్సిన పోలీసులే, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రవర్తిస్తే, అటువంటి పోలీసులు సమాజానికి హానికరంగా మారతారని చెప్పవచ్చు.మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్సై సస్పెన్షన్ఈ క్రమంలోనే అలా సమాజానికి చెడు చేసే పోలీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, తప్పు చేసిన పోలీస్ ఆఫీసర్ ఎంతటి వాడైనా సరే కచ్చితంగా అందుకు తగిన శిక్ష అనుభవిస్తాడని పోలీస్ వ్యవస్థ ఎప్పటికప్పుడు చెబుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం సురేష్ పైన సస్పెన్షన్ వేటు పడింది.వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐగా విధులు నిర్వహిస్తున్న యం సురేష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నేడు ఉత్తర్వులు జారీచేశారు..ఎస్. ఐ అవినీతికి పాల్పడు తున్నాడని, వచ్చిన ఆరోపణలు అధికారుల విచారణలో రుజువు కావడంతో ఎస్. ఐ ను సస్పెండ్ చేశారు. గత కొంత కాలంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్య కలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు




వచ్చాయి.అధికార పార్టీ నేతలకు వత్తాసుగా కేసుల తప్పుదారిగొడవలు, కేసుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, కొన్ని కేసులలో అధికార పార్టీ నేతలకు మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు రాగా, విచారణ జరిపిన ఉన్నతాధికారులు అవి నిజమని తేలడంతో ఎస్సై ను సస్పెండ్ చేశారు.గతంలో కూడా మిల్స్ కాలనీ పరిధిలో పనిచేసిన పోలీసులు అనేక వివాదాలలో చిక్కుకున్నారు.

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన ఎస్ఐ శ్రీకాంత్ అర్ధరాత్రి స్థానికంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న దళిత మహిళ పైన దాడి చేసిన ఘటన నేపథ్యంలో ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఇక తాజాగా అదే మిల్క్ కాలనీ పోలీస్ స్టేషన్ లో పని చేసిన ఎస్ఐ ఎం సురేష్ పై వచ్చిన ఆరోపణలతో, దర్యాప్తు చేసి, ఆరోపణలు నిజమని తేలడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆయనను సస్పెండ్ చేశారు. దీంతో వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో పోలీసుల తీరుపైన చర్చ జరుగుతుంది.

## బీసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



హైదరాబాద్ : బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించకుండా, బీసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. గురువారం హరీశ్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు అమరవీరుల స్థూపం దగ్గర నిరసన చేపట్టారు. అంతకు ముందు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కార్పొరేషన్‌లకు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గొల్ల కుర్మలకు, మత్స్యకారులకు చేపపిల్లలను విడుదల చేయాలన్నారు. బీసీలను నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ గద్దె దిగాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## భద్రాద్రి రాముడికి మహర్దశ: ఆలయ అభివృద్ధికి రూ.351 కోట్లు విడుదల

భద్రాచలం:భద్రాచలం దేవస్థానం, పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర సర్కారు భారీ ముందడుగు వేసింది. దేవాదాయ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, భద్రాచలం పునరా భివృ ద్ధి-పునరుజ్జీవన కార్యక్రమాల కోసం మొదటి దశలో భాగంగా రూ.351 కోట్ల పరి పాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. హామీని నిలబెట్టుకున్న ప్రభు త్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది భద్రాచలం పర్యటన సందర్భంగా ఇచ్చిన హా మీకి అనుగుణంగా ఈ



నిర్ణయం వెలువడటం విశేషం. ఈ ప్రక్రియలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిరంతర పర్యవేక్షణ, కృషి కీలక పాత్ర పోషించాయి. ఆమె తీసుకున్న ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు వేగంగా ఆమోదం నిలబెట్టుకుంది.

## తెలంగాణా విద్యార్థులకు గుడ్ న్యూస్.. మధ్యాహ్న భోజనంలో చేపలు

హైదరాబాద్ :తెలంగాణా రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ అసెంబ్లీ సమా వేశాలలో రాష్ట్రంలో జరుగుతున్న అనేక కార్యక్రమాలు, అమలవుతున్న పథకాలపై శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్రంలో పాలనపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి శుభవార్త చెప్పారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో చేపలుప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద అందించే ఆహారంలో ఇకపైన చికెన్ కు బదులుగా వారానికి ఒకరోజు చేపలు అందించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఆయన మధ్యాహ్న భోజన పథకం గురించి కీలక విషయాలను వెల్లడించారు .పిల్లలకు ఎటువంటి ఆటంకం లేకుండా కడుపునిండా పౌష్టికాహారం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద పోషకాహారం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపైన ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. పిల్లలకు ఎటువంటి ఆటంకం లేకుండా కడుపునిండా పౌష్టికాహారం లభించేలా చూసేందుకు ప్రభుత్వం వైపు నుంచి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.వారానికి ఒకరోజు చేపలు అందించాలనే ఆలోచనమధ్యాహ్న భోజన పథకంలో చికెన్ కు బదులు వారానికి



ఒకరోజు చేపలు అందించాలనే ఆలోచన ఉన్నట్టు గతంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్షలో కూడా ఆయన వెల్లడించారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినప్పటికీ పేదల సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు చర్యల అధికారులు కృషి చేయాలని సూచించారు. వారానికి ఒకసారి హాస్టల్స్ ను తనిఖీ చేస్తున్నట్టు, ఏదైనా లోపం ఉంటే హాస్టల్ ఇన్చార్జ్ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.చేపల ఉత్పత్తికి కూడా మత్స్యకారులకు తగిన సహాయం

ప్రతివారం విద్యార్థులకు పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనంలో చేపలు అందిస్తామని చెప్పిన మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందన్నారు. గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తికి కూడా మత్స్య కారులకు తగిన సహాయం చేస్తున్నామన్నారు. వారంలో ఒకరోజు చేపలను విద్యార్థులకు పెట్టడం ద్వారా మత్యకారులను కూడా ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు.

# ‘తెలంగాణ అమర్‌నాథ్ యాత్ర’.. నల్లమల అడవిలో అడ్వెంచర్ జర్నీ చేద్దామా..

హైదరాబాద్ :దట్టమైన నల్లమల అడవి.. ఎటు చూసినా కొండలు, కోనలు.. జలపాతాలు.. పక్షుల రాగాలు.. జంతువుల శబ్దాలు.. పచ్చని ప్రకృతి నడుమ వీటన్నింటినీ దాటుకుంటూ సాగే జర్నీ.. ఊహించుకుంటేనే ఎంతో థ్రిల్లింగ్ గా ఉంది కదూ.. అదే తెలంగాణ ‘అమర్‌నాథ్’ యాత్ర.. నల్లమల అడవిలో అడ్వెంచర్ జర్నీ చేసి సలేశ్వరం క్షేత్రాన్ని దర్శించుకుంటే వచ్చే అనుభూతి మాటల్లో చెప్పలేనిది. నిజంగా శివుడి ఆశీస్సులు పొందిన ఫీలింగ్ కలుగుతుంది. ఏడాదికి ఒక్కసారి మాత్రమే దర్శనమిచ్చే ఈ సలేశ్వరంలోని శివాలయానికి భక్తులు లక్షలాదిమంది పోటెత్తుతారు.తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు. రాష్ట్రంలో అనేక జాతరలు, పండగలకు ఎంతో విశిష్టత ఉంది. ఇక రాష్ట్రంలో ‘సలేశ్వరం జాతర’కు ఎంతో పేరుంది. తెలంగాణ ‘అమర్‌నాథ్’ యాత్రగా పిలుచుకునే ఈ జాతరకు ఏటా లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు.



కాలినడకన నల్లమల అడవిలో ప్రయాణించి కొండల్లో కోనల్లో దాగిన ఆ శివయ్య చెంతకు చేరుకుని పూజలు నిర్వహిస్తారు. ఈ ఏడాది చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఏప్రిల్ 2 నుండి 6 వరకు సలేశ్వరం జాతర జరగనుంది. దట్టమైన నల్లమల అడవుల్లో.. ప్రకృతి ఒడిలో సాగే అద్భుత సాహస యాత్రగా పిలుస్తుంటారు.ఇక సలేశ్వరం నాగర్ కర్నూల్ జిల్లా, లింగాల మండలంలోని నల్లమల అభయారణ్యంలో ఉంది. ఏటా ఉగాది పండగ తర్వాత వచ్చే చైత్ర పౌర్ణమి సందర్భంగా ఒక్కసారి మాత్రమే ఈ అటవీ మార్గాన్ని భక్తుల కోసం తెరుస్తారు. ఇక నల్లమల అడవిలో దాగిన ఈ ఆలయాన్ని చేరుకోవాలంటే హైదరాబాద్ నుంచి వెళ్లే భక్తులు ఎంజీబీఎస్ నుంచి శ్రీశైలం వెళ్లే బస్సు ఎక్కి మన్ననూర్ వద్ద దిగాలి. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల్లో సలేశ్వరం బేస్ క్యాంప్(రాంపూర్ పెంట) వరకు ప్రయాణించవచ్చు.ఇక్కడి నుంచి సలేశ్వరం యాత్ర స్టార్ట్ అవుతుంది. దాదాపు 5 కిలోమీటర్ల పాటు దట్టమైన అడవిలోని కొండలు, లోయలు దాటుకుంటూ కాలినడకన ఆలయానికి చేరుకోవాలి. ఇక ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అడవిలోకి అనుమతి ఉంటుంది. రాత్రిళ్లు జర్నీ చేసేందుకు భక్తులకు అనుమతి లేదు.

## తెలంగాణలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు: క్లారిటీ ఇచ్చిన కమిషనర్



హైదరాబాద్ :రాష్ట్రంలో ఎక్కడా కూడా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని.. దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌరస రఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. తెలంగాణలో గ్యాస్, పెట్రోల్ ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇం ధన నిల్వలపై ఈ మేరకు స్టీఫెన్ రవీంద్ర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బుధవారం ఒక్కరోజే 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశాయని.. సోషల్ మీడియాలో వదంతులు చూసి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచిం చారు.ఒక్క రోజే 10,799 కిలో లీటర్ల సరఫరా జరిగిందని.. సగటుగా 5,883 కిలో లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్కరోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. హైదరాబాద్ మహానగరంలో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని.. ప్రతి బంకులోనూ పౌరసరఫరా, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని పేర్కొన్నారు. బుధవారం కంటే గురువారం రోజున పెట్రోల్ బంకులు వద్ద రద్దీ తగ్గిందని స్పష్టం చేశారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా గురించి కూడా స్టీఫెన్ రవీంద్ర వివరాలను వెల్లడించారు. తెలంగాణలో గృహ వినియోగంలో 1,28, 24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు.బుధవారం ఒక్కరోజే 2,19,98 సిలిండర్లు సరఫరా చేశామని.. వినియో గదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్లే కాస్త ఇబ్బంది కలుగుతోందని స్టీఫెన్ రవీంద్ర వెల్లడి ంచారు. అలాగే 1,03,275 పీఎన్జీ కనెక్షన్లు ఉన్నాయని.. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.

# విశాఖపట్నం-బెంగళూరు ప్రయాణికులకు గుడ్ న్యూస్ ఈ వీక్లీ రైళ్లు ఇక..

**విశాఖపట్నం:** విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు తూర్పు కోస్తా రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ఈ రెండు నగరాల మధ్య ఇప్పటికే నడుపుతున్న రెండు రైళ్లకు సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ కీలక మార్గంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు, మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తూర్పు కోస్తా రైల్వే అధికారులు ట్వీట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం-ఎస్ఎంవీబీ బెంగళూరు స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తున్న రెండు ప్రత్యేక రైళ్లకు పొడిగింపు ఇస్తూ తూర్పు కోస్తా రైల్వే నిర్ణయం తీసుకుంది. ఇందులో విశాఖపట్నం నుంచి ఎస్ఎంవీబీ బెంగళూరు స్టేషన్ కు ప్రతీ ఆదివారం ప్రయాణించే ప్రత్యేక రైలు నంబర్ 08581తో పాటు ఎస్ఎంవీబీ బెంగళూరు నుంచి విశాఖపట్నానికి ప్రతీ సోమవారం ప్రయాణించే ప్రత్యే రైలు నంబర్ 08582 ఉన్నాయి. ఇందులో విశాఖ-ఎస్ఎంవీబీ బెంగళూరు రైలును ఏప్రిల్ 5 నుంచి మే 3వ తేదీ వరకూ పొడిగించారు. అలాగే ఎస్ఎంవీబీ బెంగళూరు నుంచి విశాఖ వెళ్లే రైలును ఏప్రిల్ 6 నుంచి



మే 4 వరకూ పొడిగించారు. ఈ రెండు రైళ్లకు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్ల కోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పడి, బంగారపేటలో హాల్ట్ లు ఉన్నాయి. విశాఖ నుంచి ఆదివాయం మధ్యాహ్నం 3.20కు బయలుదేరే ప్రత్యేక రైలు ఎస్ఎంవీబీ బెంగళూరు స్టేషన్ కు సోమవారం మధ్యాహ్నం 1.50కి చేరుకుంటుంది. అలాగే ఎస్ఎంవీబీ బెంగళూరు నుంచి సోమవారం మధ్యాహ్నం 3.50కు బయలుదేరే ప్రత్యేక రైలు మంగళవారం మధ్యాహ్నం 1.30కి విశాఖపట్నం చేరుకుంటుంది. ప్రతీ రైలు లోనూ 4 జనరల్, 6 స్లీపర్, 4 థర్డ్ ఏసీ ఎకానమీ, ఒక సెకండ్ ఏసీ కోచ్ లు ఉంటాయి.

# తిరుపతి ఎస్ఐహెచ్ఎం సిబ్బంది వేతన కష్టాలకు తెర



**అమరావతి, మార్చి 26:** తిరుపతి స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఎం) సిబ్బంది వేతన కష్టాలకు తెరపడింది. పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ చొరవతో రూ.84 లక్షల బకాయి వేతనాలు విడుదలయ్యాయి. గత ప్రభుత్వ వైఖరి కారణంగా గత 22 నెలలుగా జీతాలు నిలిచిపోయి సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి. ఈ సమస్య పరిష్కారం కోసం మంత్రి కందుల దుర్గేశ్‌తో పాటు కూటమి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌ను టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి, త్వరితగతిన నిధులు విడుదల చేయడానికి కృషి చేసినందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతిలో నిర్మాణాల వేళ 'మాస్టర్ ప్లాన్', కీలక మలుపు

**అమరావతి:** అమరావతి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అమరావతికి చట్టబద్ధత దిశ గా కేంద్రం ఈ పార్లమెంట్ సమా వేశాల్లోనే ఆమోదం తెలపనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం ఆమో దించి.. కేంద్రానికి పం పనుంది. ఇదే సమయంలో నిర్మాణాల వేగం పెంచే విధంగా కసరత్తు జరుగుతోంది. కాగా.. అమరావతి మాస్టర్ ప్లాన్ రూపకల్పన బాధ్య తను సింగపూర్‌కి చెందిన సుర్బానా జురాంగ్ సంస్థకు సీఆర్‌డీఏ అప్పగి ంచి ంది. అమరావతిలో నిర్మాణాల ప్రక్రియ ఊపందుకుంది. రాజధాని రెండో దశ మాస్టర్ ప్లాన్ రూప కల్పన



బాధ్యతను సింగపూర్ కు చెందిన సుర్బానా జురాంగ్ సంస్థకు సీఆర్డీఏ అప్పగించింది. రాజధాని 2వ దశ ఆర్థిక ప్రణాళిక బాధ్యతను నైట్ ఫ్రాంక్ కన్సల్టెన్సీకి అప్పగించింది. 6 నెలల్లో 2వ దశ మాస్టర్? ప్లాన్ సిద్ధం చేయాలని సీఆర్?డీఏ గడువు విధించింది. ఇటీవలే ఈ మేరకు సీఆర్డీఏ గ్లోబల్ టెండర్లను పిలిచింది. అందులో భాగ ంగా తాజాగా బాధ్యతలను ఖరారు చేసింది. మౌలిక వసతుల రూపకల్పన బాధ్యతలు ఆర్వీ అసోసియేట్స్ కు కేటాయించింది. రాజధాని తొలి దశకు మాస్టర్ ప్లాన్‌ను సుర్బానా జురా ంగ్, తొలి దశ మౌలిక వసతుల ప్రణాళికను ఆర్వీ అసోసి యేట్స్ సంస్థలే రూపకల్పన చేసి ప్రభుత్వానికి అందించాయి. అమరావతి పరిస్థితుల పై ఆ 2 సంస్థలకు కూడా పూర్తి అవగాహన ఉండటంతో.. తిరిగి వారికే తాజా బాధ్యతలను అప్పగించారు.

# పాలకోసం ఏడుస్తుందని పసిదాన్ని చంపేసిన తల్లి.. తిరుపతి జిల్లాలో దారుణం



**తిరుపతి:** సమాజంలో రోజు రోజుకి విపరీత ధోరణులు చోటు చేసుకుంటున్నాయి. పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలను సైతం కాటికి పంపిస్తున్న తల్లిదండ్రుల సంఖ్య రోజురోజుకీ పెరు గుతోంది. నిన్నటికి నిన్న ఒక తండ్రి రెండేళ్ళ చిన్నారికి సపోటా పండులో ఎలుకల మందు కలిపి తినిపించి ప్రాణం తీస్తే, ఇక తాజాగా ఓ తల్లి రోజుల బిడ్డ ఉసురు నిష్కారణంగా తీసింది. మాతృత్వానికే మచ్చ తెచ్చిన దారుణ ఘటనరెండేళ్ళ పసి బిడ్డ ప్రాణం తీసిన తండ్రి, పసి బిడ్డ ప్రాణం తీసిన తల్లి ఇద్దరూ కుటుంబ కలహాలతో ఉండటం ప్రధానంగా కనిపిస్తుంది. తాజాగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో అటు వంటి ఘటనే చోటుచేసుకుంది. ఈ ఘటన వివరాలలోకి వెళితే.. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఎన్ ఆర్ అగ్రహారంలో మాతృ త్వానికే మచ్చ తెచ్చిన దారుణ ఘటన వెలుగు చూసింది. పసి బిడ్డ ప్రాణం తీసిన తల్లిహేమావతి అనే ఒక మహిళ తనకు కొద్దిరోజుల క్రితం పుట్టిన పసిబిడ్డను అత్యంత దారుణంగా చంపేసింది. కడుపున పుట్టిన బిడ్డ మీద ఉండే మమకారం కూడా లేకుండా కసాయిగా మారి చిన్నారి ప్రాణం తీసింది. అసలు కన్నతల్లి బిడ్డ ప్రాణం తీయడానికి గల కారణం తెలిస్తే ప్రతి ఒక్కరు షాక్ అవుతారు. పాలకోసం బిడ్డ ఏడుస్తుందని కోపంతో బిడ్డను చంపేసిన తల్లిబిడ్డ తరచుగా పాల కోసం ఏడుస్తూ ఉండడంతో, ఆ ఏడుపు నచ్చక తల్లి ఈ ఘాత ుకానికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఈ విష యాన్ని ఆమె పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించినట్టు సమాచారం. ముక్కుపచ్చలారని లోకం తెలియని పసి బిడ్డను అమానుషంగా హతమా ర్చడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ప్రస్తు తం పోలీసులు హేమావతిని అదుపులోకి తీసు కొని విచారిస్తున్నారు. గత కొంతకాలంగా భర్తతో గొడవలు పడుతున్న సదరు మహిళ బిడ్డ ను హతమార్చడం వెనుక బిడ్డ ఏడుపు కార ణమా లేక మరేదైనా ఎచేస్తున్నారు.

# అడ్మిషన్స్ ఓపెన్, జూన్ 1 నుంచి క్లాసులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువాలనుకునే విద్యార్థులకు కీలక అప్‌డేట్ వచ్చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సుల ప్రవేశాల షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారికంగా విడుదల చేసింది. ఇంటర్ బోర్డు కార్యదర్శి పి. రంజిత్ బాషా ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కళాశాలలు ఈ నిబం ధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశి ంచారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఏప్రిల్ 1వ తేదీ నుంచే విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇక అసలైన ప్రవేశాల ప్రక్రియ ఏప్రిల్ 6వ తేదీ నుంచి మొదలై జూన్ 1వ తేదీ వరకు కొనసా గుతుంది. అడ్మిషన్లు పూర్తి చేయడానికి జూన్ 1వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించారు. ప్రవేశాల ప్రక్రియ ముగిసిన వెంటనే, అదే రోజు అంటే జూన్ 1 నుంచే జూనియర్ కళా శాలల్లో క్రమబద్ధమైన



తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ అడ్మిషన్ల షెడ్యూల్ రాష్ట్రంలోని అన్ని రకాల విద్యాసంస్థలకు వర్తిస్తుందని బోర్డు స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, అన్-ఎయిడెడ్, కో-ఆపరేటివ్, రెసిడెన్షియల్, సాంఘిక మరియు గిరిజన సంక్షేమ కళాశాలలతో పాటు మోడల్ స్కూల్స్, ఇంటర్ కోర్సులు అందించే డిగ్రీ కళాశాలలు కూడా ఈ గడువులోనే ప్రవేశాలు పూర్తి చేయాలి. అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి వివరాలను నిర్ణీత కాలంపరిమితిలోగా చేశారు.

# మార్కాపురం బస్ దుర్ఘటనలో కొడుకును కాపాడి తల్లి సజీవదహనం



**అమరావతి :** సృష్టిలో తియ్యనిది అమ్మప్రేమ. నవమోసాలు మోసి బిడ్డలను కని ప్రపంచానికి పరిచయం చేసిన అమ్మ తన బిడ్డ ప్రాణాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మంటల్లో ఆహుతైన విషాద ఘటన మార్కాపురం బస్సు ప్రమాదంలో చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారు జా మున ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్ లారీని ఢీకొని మంటలు చేలరేగి 14 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటన సమయంలో బస్సులోనే ప్రయాణిస్తున్న కనిగిరి మండలం మందాడి వారిపల్లికి చెందిన ఉప్పు రమాదేవి(45), ఆమె కుమారుడు కొడుకు మనోహర్ కూడా ఉన్నారు. ప్రమాదానికి గురైన బస్సులో మంటలను గమనించిన తల్లి కొడుకును బయటికి తోసేసింది. అదే సమయంలో మంటలు ఎక్కువ కావడంతో రమాదేవి బస్సు మంటల్లో చిక్కుకుని సజీవదహనమైంది. కళ్లెదుటే తల్లి మరణించడంతో కుమారుడు మనోహర్ రోదనలు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేశాయి.

# ఏపీలో రేపు తీవ్ర వడగాల్పులు-ఈ జిల్లాలకు అలర్ట్..



**అమరావతి :** ఏపీలో వేసవి తాపం అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా కోస్తా జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతున్నాయి. పలు జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం కూడా కనిపి స్తోంది. ఇదే క్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం తాజాగా ఓ అలర్ట్ జారీ చేసింది. రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత ఉంటుందని అందులో హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వేసవితాపం ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతోంది. ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ రేపు శుక్రవారం (27-03-2026) రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రమైన వడగా ల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత ఉంటుందని తెలిపింది. ఇందులోనూ ఏయే మండలాల్లో ఈ ప్రభావం ఉంటుందో కూడా వివరాలను వెల్లడించింది. ఇందులో పార్వ తీపురం మన్యం జిల్లాలోని గుమ్మ లక్ష్మీపురం, కురుపాం, అలాగే అల్లూరి సీతారా మరాజు జిల్లాలోని చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, కాకినాడ జిల్లాలోని జగ్గంపేట, తూర్పుగోదావరి జిలాలోని కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, ఇబ్రహీంపట్నంలోనూ వడగాల్పుల తీవ్రత ఉంటుందని తెలిపింది. భారీగా పెరిగిన ఎండ తీవ్రత.. 40 డిగ్రీల రికార్డుకు దగ్గరలోఇలా రేపు వడగాల్పులు వీచే 32, శనివారం వడగాల్పులు వీచే 90 మండలాలు, ఉష్ణోగ్రతల పూర్తి వివరాలతో ఓ లింక్ ను కూడా రిలీజ్ చేసింది.

# తిరుమలకు వెళ్లేవారికి గుడ్ న్యూస్, ఇక నేరుగా...

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. గత కొన్ని రోజులతో పోల్చు కుంటే ఈరోజు కొంత భక్తుల రద్దీ తక్కువగానే కనిపిస్తుంది. గత పదిహేను రోజుల నుంచి తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కంపార్ట్ మెంట్లన్నీ నిండిపోయి బయట వరకూ క్యూ లైన్ విస్తరించింది. అదే సమయంలో శ్రీవారి హుండీ ఆదాయం కూడా భారీగా పెరిగి ందని తిరుమల తిరుపతి దేవ స్థానం అధికా రులు తెలిపారు. తిరిగి రేపటి నుంచి రద్దీ మొదలవుతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో టీటీడీ భక్తుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల కొండను కాలుష్య రహితంగా మార్చేందుకు తిరుపతి నుంచి డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే 64 బస్సులను కనుమదారుల్లో నడుపు తున్నారు. తిరుమలలోనూ భక్తులకు ఉచిత రవాణా కోసం మరో 12 ఎలక్ట్రిక్ బస్సులు



(ధర్మం థాలు) అందుబాటులో ఉన్నాయి. 34 ఈవీ కార్లను అధికారులు వినియోగిస్తున్నారు. తిరుమల-తిరుపతి మధ్య పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడపాలనే లక్ష్యం మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జిల్లాకు 350 బస్సు లను విడతల వారీగా ఇచ్చేందుకు గ్రీన్‌స గ్నల్ ఇచ్చాయి. తొలి విడతలో 50 బస్సులను మంగళం డిపోకు కేటాయించారు. ఈ క్రమంలో తిరుమలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టి లో పెట్టుకుని అనేక ఆటోమొబైల్ సంస్థలు తమ ఈవీ బస్సులను తిరుమల-తిరుపతి మధ్య నడిపేందుకు పోటీ పడుతున్నాయి. టెండర్ల నిబంధనల మేరకు ఇటీవల కొన్ని సంస్థలు ముందుకు రాగా వాటి టెస్ట్ రైడ్‌లు మొదలయ్యాయి. తాజాగా, 'న్యూటన్' ఆటో సంస్థకు చెందిన ఈవీ బస్సుల పనితీరును ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే తిరుపతి-కాణిపాకం మధ్య టెస్టులను పూర్తిచేసిన వీరి బృందం రెండు రోజుల నుంచి తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్లలో బస్సును తిప్పుతూ పరిశీలన చేస్తున్నారు. ఫ్రంట్‌డోర్‌తో పాటు మిడిల్ డోర్ సదుపాయం కలిగిన ఈ బస్సు తొలిమూడురోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మలుపుల్లో సైతం సులువుగా ప్రయా ణించడాన్ని గుర్తించారు. లోడ్, స్పీడ్, రేంజ్ వంటి వాటిని నమోదు చేసి త్వరలోనే వీరి బృందం నివేదిక సమర్పించనుంది. అలాగే మరికొన్ని సంస్థల ఈవీ బస్సులను కూడా పరిశీలన చేసి ఇచ్చే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# మార్కాపురం బస్సు ప్రమాద బాధితుల కోసం ప్రధాని కీలక ప్రకటన

**ప్రకాశం జిల్లా :** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం తీవ్ర విషాదం మిగుల్చింది. ఈ ప్రమాదంలో ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికా రులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాగా, ఈ ప్రమాదం పైన ప్రధాని మోదీ స్పందించారు. బాధితులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అటు.. సీఎం చంద్ర బాబు ఈ ప్రమాదం పై సమీక్ష చేసారు. గాయపడిన వారికి చికిత్స తో పాటుగా బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర



మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. కాగా.. బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధి కారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు.

# ఈ ప్రాంతాల్లో వంట గ్యాస్ సరఫరా పై ప్రభుత్వం కీలక నిర్ణయం, ఇక నుంచి.

**అమరావతి :** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ కొరత వార్తలతో వినియోగదారుల్లో పలు ప్రాంతాల్లో ఆందోళన కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో వినియోగదారులు ఏజెన్సీల వద్దకు చేరుకొని గ్యాస్ రీఫిల్ కోసం వేచి చూస్తున్నారు. ఇటు ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి. ప్రభుత్వం ఎలాంటి కొరత లేదని చెబుతున్నా... ఆందోళన కొనసాగుతోంది. వంట గ్యాస్ పెద్ద మొత్తంలో బుకింగ్స్ జరుగుతున్నాయి. ఈ నేపథ్యం లో వంట గ్యాస్ సరఫరా పై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. ఈ రోజు జరిగిన మంత్రివర్గ భేటీలో పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగంపై మంత్రి వర్గంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పట్టణాల్లో ప్రస్తుతం ఎల్ పీజీ గ్యాస్ వాడుతోన్న వినియోగదారులకు పైప్డ్ నాచులర్ గ్యాస్ అందించేలా చర్యలు చేపడతామని వివరించారు. దేశం లో తొలిసారిగా రాష్ట్రంలో ఎల్ పీజీ నుంచి పీఎన్ జీ కి మార్పిడి ని ప్రారంభి స్తున్నట్లు ప్రకటించారు. విజయవాడ ,గుంటూరు, తిరుపతి,నెల్లూరు, కాకినాడ, కర్నూలు నగరాల్లో వినియోగదారులకు పీఎన్ జీఅందుబాటులోకి తేవాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అదే విధంగా పర్యావరణ హితమైన పైప్డ్ నేచరల్ గ్యాస్ ను ప్రజలు ఎక్కువగా వినియోగించేలా ప్రోత్సహించాలని కేబినెట్ నిర్ణయించింది. తిరుమల,విజయవాడ దుర్గగుడి , శ్రీకాళహస్తి,అన్నవరం, సింహాచలం దేవాలయ్యాల్లో పైప్డ్ నేచులర్ గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని నిర్ణయించారు. ఏపీ కేబినెట్ లో చర్చ.. నిర్ణయాలుకాగా, అన్ని పట్టణాల్లో అన్నా క్యాంటీన్లలోనూ పీఎన్ జీ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్నామని మనోహర్ వెల్లడించారు. ముందుగా పట్టణాల్లోని అపార్టుమెంట్లలో పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా కు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గత వైసీపీ ప్రభుత్వం పీఎన్ జీ పై జీఎస్టీని 5 నుంచి 25 శాతానికి పెంచిందని.. పట్టణాల్లో పీఎన్ జీ గ్యాస్ వినియోగదారులను పెంచేలా, ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. పట్టణాల్లో దీపం పథకంలోని గ్యాస్ కనెక్షన్లను పీఎన్ జీ గ్యాస్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దీపం పథకం కింద ఇచ్చే రూ.2400



ఆర్థిక సాయాన్ని పైఎన్ జీ గ్యాస్ కు మారిన వారికి ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. పీఎన్ జీ కి మార్పిడి చేసుకున్న వారికి ఉచిత గ్యాస్ సరఫరా పథకం కింద 2 నెలలకు ఓ సారి లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని ప్రకటించారు. పట్టణ ప్రాంతాల్లోని 6 గ్యాస్ సరఫరా సంస్థలు అదనపు పైప్ లైన్లు వేసేలా ప్రభుత్వం ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. 10 లక్షల ఎల్ పీ గ్యాస్ లను పీఎన్ జీ కనెక్షన్లకు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం ఆదేశించారని.. దీని ద్వారా ఆర్థికంగా 30 శాతం ఆదా అవుతుందని వివరించారు. పాఠశాలలకు సెలవులు ఇచ్చాక వారికిచ్చే గ్యాస్ ను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తామని స్పష్టం చేసారు.

## 100 అశ్లీల వీడియోలు, రూ. 1500 కోట్లు.. ఓ దొంగ బాబా



**మహారాష్ట్ర** :మహారాష్ట్రలో సంచలనం సృష్టిస్తున్ననాసిక్ 'నకిలీ బాబా' అశోక్ ఖరాత్ ఉదంతం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. అత్యాచార కేసులో అరెస్టయిన ఈ స్వయం ప్రకటిత గాడ్‌మ్యాన్ గురించి విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. దొంగ బాబా అశోక్ ఖరాత్‌కు చెందిన నాసిక్ జిల్లాలోని "శ్రీ ఈశాన్యేశ్వర దేవస్థాన్ ట్రస్ట్"కు 2018లో అప్పటి మహారాష్ట్ర సర్కారు రూ.1.05 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు అధికారిక పత్రాల ద్వారా వెల్లడైంది. ప్రాంతీయ పర్యాటక అభివృద్ధి పథకం కింద ఆలయ ప్రాంగణంలో హాల్ నిర్మాణం, పార్కింగ్, భక్తుల బస, మరుగుదొడ్ల సౌకర్యాల కోసం ఈ నిధులను కేటాయించారు. అప్పట్లో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్న బీజేపీ జైకుమార్ రావల్ హయాంలో ఈ నిధుల మంజూరు జరిగింది.విచారణలో వెలుగులోకి రూ.1500 కోట్ల సామ్రాజ్యంఓ సామాన్యుడిగా జీవితాన్ని మొదలుపెట్టిన అశోక్ ఖరాత్.. గడిచిన కొన్నేళ్లలో ఏకంగా రూ.1500 కోట్ల ఆస్తులను కూడబెట్టినట్లు సిట్ విచారణలో తేలింది. భారీగా భూములు, భవనాలు, విలాసవంతమైన వాహనాలు ఆయనకు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ కూడా రంగంలోకి దిగి ఆయన ఆర్థిక లావాదేవీలపై ఆరా తీస్తోంది.పోలీసుల తనిఖీల్లో అశోక్ ఖరాత్‌కు సంబంధించిన డిజిటల్ పరికరాల నుంచి సుమారు 100 అశ్లీల వీడియోలను స్వాధీనం చేసుకున్నారు. మూఢనమ్మకాల పేరుతో మహిళలను లోబర్చుకుని వారిపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా.. ఆ దృశ్యాలను వీడియో తీసి బ్లాక్‌మెయిలింగ్ చేసేవాడని ఆరోపణలు వస్తున్నాయి. సైబర్ పోలీసులు ఈ వీడియోలను విశ్లేషిస్తు న్నారు. అత్యాచార కేసుతో బయటపడిన బండారం35 ఏళ్ల మహిళ ఫిర్యాదుతో ఈ దొంగ బాబా బండారం బయటపడింది. మూడేళ్ల పాటు తనపై వరుసగా అత్యాచారానికి పాల్పడ్డాడని ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఐపీఎస్ అధికారిణి తేజస్వి సత్పుటే నేతృత్వం లోని సిట్( ప్రత్యేక దర్యాప్తు బృందం) ఇప్పటివరకు ఖరాత్‌పై ఆరు క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ దొంగ బాబా బాధితుల్లో ఓ గర్భిణీ స్త్రీ ఉండటం గమనార్హం.

## భారత్ లో చమురు స్టాక్ ఇదే.. తేల్చేసిన కేంద్ర ప్రభుత్వం




**న్యూఢిల్లీ** :ఇరాన్ వార్ వేళ దేశంలో ఎక్కడికక్కడ చమురు కొరత ఏర్పడుతోంది. ముఖ్యంగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అన్నింటికీ సిద్ధంగా ఉండాలంటూ ప్రధాని మోడీ రెండు రోజుల క్రితం పార్లమెంట్ లో చేసిన ప్రకటన తర్వాత జనం బంకులకు వెళ్లి పెట్రోల్, డీజిల్ ను స్టాక్ పెట్టుకోవడం ప్రారంభించారు. దీంతో స్టాక్ లు లేకుండా పోయాయి. వీటిని రప్పించేందుకు బంకులు ఇబ్బందులు పడుతున్నాయి. ఇలాంటి సమ యంలో కేంద్రం చమురు స్టాక్ పై క్లారిటీ ఇచ్చింది. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు రెండు నెలలకు సరిపడా చమురు, ఇంధన నిల్వలు ఉన్నా యని కేంద్ర ప్రభుత్వం ఇవాళ వెల్లడించింది. చమురు కొరత వదంతులపై ఆందోళన చెందవద్దని ప్రజల్ని కోరింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ఇంధన పరిస్థితి స్థిరంగా, పూర్తిగా అదుపులో ఉందని అధికారులు తెలిపారు. రాబోయే 60 రోజుల కు సరిపడా ముడి చమురు నిల్వల్ని స్టాక్ పెట్టుకున్నట్లు పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆయిల్ మార్కెటింగ్ కంపె నీలు దిగుమతులను ముందుగానే ప్లాన్ చేసుకున్నాయని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని తెలిపింది .హా ర్ముజ్ జలసంధి వద్ద సమస్యలున్నా భారత్ 40కి పైగా దేశాల చమురు సరఫరాదారుల నుండి ముడి చమురును సేకరిస్తోంది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో నడుస్తూ, ఇంధన సరఫ రాను స్థిరంగా ఉంచుతున్నాయి. దీంతో మొత్తం నిల్వ సామర్థ్యం 74 రోజులకు సరిపోగా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాస్తవ నిల్వ సుమారు 60 రోజులకు సరిపోతుందని తెలిపింది. ఇందులో ముడి చమురు, శుద్ధి చేసిన ఉత్పత్తులు, భూగర్భ గుహలలో నిల్వ ఉన్న వ్యూహాత్మక నిల్వలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా ఎల్పిజి కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అన్ని ఇంధన కేంద్రాలు సాధారణంగా పనిచేస్తున్నాయి మరియు ఎటువంటి రేషనింగ్ వెల్లడించింది.

## చమురు వేట: రంగంలోకి కృష్ణ గోదావరి నుంచి అండమాన్ వరకు..



**న్యూఢిల్లీ** :ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు భారత్ తన చమురు అన్వేషణను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఓఎ న్‌జీసీ సుమారు 18 నుంచి 20 బిలియన్ డాలర్ల భారీ వ్యయంతో లోతైన సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ చేసేందుకు ప్రపంచవ్యాప్త టెండర్లను ఆహ్వానించింది. ఐదేళ్ల కాల పరిమి తితో అత్యాధునిక డ్రిల్‌షిప్‌లు, సెమీ-సబ్ మెర్సిబుల్ రిగ్‌లను అద్దెకు తీసుకోవడమే ఈ టెండర్ ప్రధాన ఉద్దేశం.ఓఎన్‌జీసీ తన అన్వేషణ ప్రణాళికను కేవలం పాత బేసిన్‌లకే పరిమితం చేయకుండా, కొత్త సరిహద్దులను వెతుకుతోంది. ప్రస్తుతం చమురు ఉత్పత్తి అవు తున్న కృష్ణ-గోదావరి బేసిన్‌లో కార్యక లాపాలను ముమ్మరం చేయడంతో పాటు, ఇప్పటివరకు పెద్దగా అన్వేషించని అండమాన్, నికోబార్ దీవుల సమీపంలోని అత్యంత లోతైన జలాలపై దృష్టి సారించింది.ఈ ప్రాజెక్టులోని సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ చమురు దిగ్గజాలైన ఎక్సాన్‌మొబిల్, బీపీ, టోటల్ ఎనర్జీస్, పెట్రోబ్రాస్‌ల సహకారాన్ని ఓఎన్‌జీసీ కోరుతోంది. ముంబైలో జరిగిన ప్రీ-బిడ్ సమావేశానికి ఇప్పటికే డజనుకు పైగా అంతర్జాతీయ సంస్థలు హాజరవ్వడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను చాటిచెబుతోంది. ఒకవైపు స్వదేశీ అన్వేషణ జరుగుతుండగానే, మరోవైపు తక్షణ అవసరాల కోసం భారత్ రష్యా నుంచి భారీగా ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరియు హార్ముజ్ జలసంధి వద్ద అంతరాయాల కారణంగా ప్రపంచ సరఫరా తగ్గడంతో, భారత రిఫైనరీలు ఏప్రిల్ డెలివరీ కోసం సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల రష్యా ముడి చమురును కొనుగోలు చేశాయి. ఇది ఫిబ్రవరి నెల కొనుగోళ్ల కంటే రెట్టింపు కావడం గమనార్హం. అమెరికా ఇచ్చిన తాత్కాలిక మినహాయింపులు కూడా రష్యా నుంచి చమురు సేకరణ పెరగడానికి మార్గం సుగమం చేశాయి.ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో సరఫరా కొరత ఉండటంతో, రష్యా చమురు కొనుగోళ్లు బ్రెంట్ క్రూడ్ ధర కంటే బ్యారెల్‌కు ఏ5-15 ప్రీమియంతో జరిగాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## 30 మంది బాలికలపై మూడేళ్లుగా అత్యాచారం.. బీజేపీ కార్పొరేటర్ కుమారుడు అరెస్ట్



**పనాజీ:** బీజేపీ కార్పొరేటర్ కుమారుడి దారుణాలు బయటపడ్డాయి. సుమారు 30 మంది బాలికలపై మూడేళ్లుగా అతడు అత్యాచారానికి పాల్పడ్డాడు. వీడియోలు రికార్డ్ చేసి వారిని బ్లాక్‌మెయిల్ చేశాడు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి ఆ యువకుడు ఈ వీడియోలను వారికి చూపించాడు. స్థానికుల్లో ఆగ్రహం రేకెత్తడంతో అతడ్ని అరెస్ట్ చేశారు. బీజేపీ పాలిత గోవాలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ కార్పొరేటర్ సుశాంత్ నాయక్ కుమారుడైన 22 ఏళ్ల సోహమ్ సుమారు 30 మంది బాలికలను లైంగికంగా వేధించాడు. గత మూడేళ్లుగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ వీడియోలను రికార్డ్ చేసి వారిని బ్లాక్‌మెయిల్ చేశాడు. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేస్తానని మైనర్ బాలికలను అతడు బెదిరించాడు.కాగా, మార్చి 22న ఆదివారం రాత్రి సోహమ్ తన స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. ఈ సందర్భంగా బాలికలతో లైంగిక చర్యల వీడియోలను ఫ్రెండ్స్‌కు చూపించాడు. దీంతో ఈ విషయం బయటపడింది. ఇది తెలుసుకుని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. సోహమ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు.మరోవైపు సోహమ్ నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. సుమారు 30 మంది మైనర్ బాలికలను లైంగికంగా వేధించిన నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత బాలికలను గుర్తించి వారి వాంగ్మూలాలు రికార్డ్ చేస్తామని అన్నారు. బాధిత బాలికల గోప్యత, భద్రతకు హామీ ఇచ్చారు.

## క్లాస్‌రూంలో విద్యార్థినికి లవ్ ప్రపోజ్ చేసిన ప్రొఫెసర్.. చితకబాదిన స్టూడెంట్స్



**బెంగళూరు:** బెంగళూరు పరిధిలోని ఒక మెడికల్ కాలేజీలో ఉద్రిక్తత నెలకొంది. ఒక స్టూడెంట్‌కు ఏకంగా క్లాస్‌రూంలోనే లవ్ ప్రపోజ్ చేశాడు ప్రొఫెసర్. దీంతో అతడిని క్యాంపస్‌లోనే ఆ అమ్మాయి చెప్పుతో కొట్టింది. తోటి విద్యార్థులు కూడా ఆ ప్రొఫెసర్‌పై దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో ప్రకారం.. కర్ణాటక రాజధాని బెంగళూరు సరిహద్దు, తుంకూరు పరిధిలోని శ్రీ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఒక ప్రొఫెసర్ క్లాస్ రూంలో అందరు విద్యార్థుల మధ్య ఒక స్టూడెంట్‌కు లవ్ ప్రపోజ్ చేశాడు.తనపై విద్యార్థులు చూపించే ప్రేమను దాచుకోలేకపోతున్నానని, మీ బ్యాచ్‌లోని ఒక ముఖ్యమైన విద్యార్థినికి లవ్ ప్రపోజ్ చేయబో తున్నా అంటూ చెప్పాడు. ఆ అమ్మాయి కూడా తనను ఇష్టపడుతోందని, అందుకే తను కూడా ప్రేమిస్తున్నానని చెప్పాడు. అందరిముందే క్లాస్ రూంలో ఆ అమ్మాయికి ఐ లవ్ యూ చెప్పాడు. దీంతో షాకైన ఆ అమ్మాయి తాను ఎప్పుడు లవ్ ప్రపోజ్ చేశానో చెప్పాలని ప్రొఫెసర్‌ను అడి గింది. ఆ అమ్మాయి తనకు లవ్ ప్రపోజ్ చేసి ందని, దీనిపై ఆధారంగా సీసీటీవీ ఫుటేజ్ కూడా ఉందని చెప్పాడు. అయితే, ఆ ఫుటేజ్, ఆధారాలు చూపించాలని విద్యార్థిని అడగ డంతో అతడు అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఈ ఘటన గురించి విన్న విద్యార్థులు ఆగ్రహా వేశాలకు లోనయ్యారు. దీంతో క్యాంపస్‌లో ఉద్రిక్తత నెలకొంది.కొద్దిసేపటి తర్వాత ఆ ప్రొఫెసర్ క్యాంపస్ నుంచి వెళ్లిపోతుండగా, అతడి కారు వద్ద విద్యార్థులు అడ్డుకుని దాడి చేశారు.

## అందరిముందు చెప్పిన ప్రొఫెసర్.. చెప్పుతో కొట్టిన విద్యార్థిని




**కర్ణాటక** :తల్లిదండ్రుల తర్వాత గురువును అధికంగా అభిమానిస్తుంటారు విద్యార్థులు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువుపై తమ అభిమానాన్ని చాటుకుంటారు. అయితే పాఠాలు చెప్పాల్సిన గురువు కీచకుడిగా మారాడు. అందరిముందూ సిగ్గు లేకుండా ఓ విద్యార్థి నికిచెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతో ంది. ఈ ఘటన బెంగళూరులో జరిగింది. కర్ణాటకలోని తుమకూర్ లో ఉన్న శ్రీ సిద్ధార్థ్ మెడికల్ కాలేజీలో షాకింగ్ ఘటన జరిగింది. ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్.. అదే కాలేజీలో చదు వుతున్న ఓ విద్యార్థినికి క్లాస్ రూమ్ ముందే చెప్పాడు. దాంతో ఆగ్రహానికి గురైన విద్యార్థులు ఆ ప్రొఫెసర్ ను చితకబాదారు. ఈ కాలేజీకి హెడ్ అయిన కర్ణాటక హోం మంత్రి జీ. పరమేశ్వర.. ఆ ప్రొఫెసర్ ను సస్పెండ్ చేశారు. అబ్దుల్ అనే ప్రొఫెసర్ ఓ కాలేజీ ఈవెంట్ లో మాట్లాడుతూ.. " ఈ బ్యాచ్ నాకు ఇచ్చిన ప్రేమను మరువలేను. అలాగే ఈ బ్యాచ్ లోని ఓ ముఖ్యమైన విద్యార్థినికి నేను ప్రొపోజ్ చేయాలని అనుకుంటున్నాను. ఆ తర్వాత నేను బ్యాచ్ మొత్తానికి చాక్లెట్స్ పంచిపెడతాను. అని అందరిముందు ఆ విద్యార్థినికి చెప్పాడు అబ్దుల్. దాంతో ఆగ్రహించిన విద్యార్థులు అతడ్ని చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.ప్రొఫెసర్ అబ్దుల్ అందరి ముందూ చెప్పి పోడియం కిందకు దిగుతుండగా.. విద్యార్థులు అతడికి అడ్డుపడి ప్రిన్సిపల్ దగ్గరికి తీసుకెళ్లారు. అక్కడ కొద్దిసేపు వాగ్వాదం చేసుకున్నాక అక్కడే సదరు విద్యార్థిని.. ప్రొఫెసర్ ను చెప్పుతో కొట్టింది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## పెట్రోల్ బంకుల్లోనూ మద్యం.. కొత్త ఎక్సైజ్ పాలసీకి ఆమోదం



**చండీగఢ్:**చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంత పరిపాలన విభాగం 2026-27 ఆర్థిక ఏడాదికి సంబంధించి సరికొత్త ఎక్సైజ్ పాలసీని ఖరారు చేసింది. ఈ నూతన విధాన ప్రకారం.. మద్యం విక్రయాలను మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటివరకు కేవలం వైన్ షాపులకే పరిమితమైన మద్యం విక్రయాలు, ఇకపై పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, స్థానిక మార్కెట్లలోనూ అందుబాటులోకి రానున్నాయి. అందుబాటులోకి విదేశీ మద్యంనూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా పెద్ద డిపార్ట్మెంటల్ స్టోర్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇకపై సామాన్య ప్రజలు సరుకులు కొనుగోలు చేసే డిపార్ట్మెంటల్ స్టోర్లలోనే విదేశీ మద్యం, వైన్, బీర్లను కొనుగోలు చేయవచ్చు. దీని వల్ల వినియోగదారులకు కావాల్సిన బ్రాండ్లు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. చండీగఢ్ అంతటా 97 మద్యం దుకాణాలకు అనుమతులు ఇస్తూ.. ఇకపై బాట్లింగ్ ప్లాంట్లు వారానికి 6 రోజుల పాటు పనిచేయడానికి అనుమతి లభించింది. మరోవైపు భారతీయ మద్యం, బీర్, వైన్ ధరలపై 2 శాతం వరకు పెరుగుదల ఉండొచ్చని అంచనా.డిజిటల్ విప్లవంమద్యం విక్రయాల్లో అవినీతిని తగ్గించి పారదర్శకతను పెంచడేందుకు ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను తప్పనిసరి చేసింది. ప్రతి మద్యం దుకాణంలో కార్డ్ పేమెంట్స్, పీఓఎస్ మిషన్లు ఉండాలి. నగదు రహిత లావాదేవీల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో లెక్కలు స్పష్టంగా ఉంటాయని అధికారులు భావిస్తు న్నారు. ఇదే కాకుండా మద్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా సరఫరాలో ఎటువంటి అక్రమాలు జరగకుండా నిఘా పెట్టమన్నారు.ఆల్కహాల్ మీటర్లుఈ ఎక్సైజ్ పాలసీలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఆల్కహాల్ మీటర్ల ఏర్పాటు. హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లలో మద్యం సేవించే వారు తాము ఎంత మోతాదులో తాగారో స్వయంగా పరీక్షించుకోవడానికి ఈ యంత్రాలను అందుబాటులో ఉంచాలి.

## ఆన్సర్ షీట్ లో డబ్బులు: 'పాస్' చేయాలని బేరం.. టీచర్ రియాక్షన్



**హైదరాబాద్** :తెలంగాణలో ఇటీవల ఇంటర్ పరీక్షలు పూర్తయిన క్రమంలో ఇంటర్ పరీక్షల్లో ఒక విద్యార్థి రాసిన ఆన్సర్ షీట్ వైరల్ అయిన న్యూస్ మనందరికి గుర్తుంది.. అందులో అతను "నాకు అమ్మా నాన్న లేరు సార్ మీరే నాకు అమ్మా నాన్న.. నన్ను పాస్ చేయండి సార్.. నేను చదువుకున్నవి పరీక్షలో రాలేదు.. దేవుడు ఉన్నాడని నమ్ముతున్నా.. మీరే నా దేవుడు సార్" వేడుకుంటూ రాసిన లేఖ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇది మరువక ముందే ఇంకో ట్విస్ట్ ఇచ్చాడు టెన్త్ విద్యార్థి.చదువు రాకపోయినా పర్వాలేదు.. చేతిలో పైసలు ఉంటే చాలు 'పాస్' అయిపోవచ్చు అనుకున్నాడో తెలివైన విద్యార్థి. పరీక్షా పత్రంలో జవాబులు రాయడం మానేసి, ఏకంగా ఇన్విజిలేటర్‌కే లంచం ఆఫర్ చేశాడు. జవాబు పత్రం మధ్యలో వెయ్యి రూపాయల నగదు ఉంచి, తనను గట్టెక్కించాలని కోరాడు. ఝార్ఖండ్‌లోని పలమౌ జిల్లాలో వెలుగుచూసిన ఈ ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా విద్యా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా బోర్డు పరీక్షల మూల్యాంకన ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలో ఒక ఉపాధ్యాయుడు సంస్కృతం జవాబు పత్రాలను దిద్దుతుండగా, ఒక పేపర్లో రెండు రూ.500 నోట్లు దర్శనమిచ్చాయి. ప్రశ్నలకు సమాధానాలు రాయలేని ఆ విద్యార్థి, దిద్దే ఉపాధ్యాయుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ అడ్డదారి తొక్కాడు. నోట్లు పెడితే కనీసం పాస్ మార్కులైనా వేస్తారని ఆశించాడు.

## యుద్ధంలో అమెరికా గెలువదు, ఇరాన్ ఓడదు.. రాందేవ్ బాబా కామెంట్



**న్యూఢిల్లీ** :ఇరాన్ పై అమెరికాఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంపై యోగా గురు, పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో అమెరికా గెలువదని, ఇరాన్ ఓడిపోదని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి స్థాపనలో భారత్ కీలకపాత్ర పోషిం చాలని పిలుపునిచ్చారు. హరిద్వార్ లోని పతం జలి యోగపీఠ్ ఇవాళ జరిగిన రామనవమి వేడుకల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.'ఈ యుద్ధంలో అమెరికా గెలు వదు, ఇరాన్ ఓడిపోదని నేను గతంలో చెప్పాను. 1000-1200 కిలోమీటర్ల నుంచి 4000-5000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యా లను ఛేదించగల బాలిస్టిక్ క్షిపణులను ప్రయో గించడం ద్వారా.. కేవలం ఆయుధాలను వినియోగించడం ద్వారా ఎవరూ ఎవరినీ భయపెట్టలేరని ఇరాన్ నిరూపించింది' అని రాందేవ్ విశ్లేషించారు. ప్రజాస్వామ్యం అంటే ఇతరులను భయపెట్టడం కాదని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గర్వపడే అమెరికా, ఇతర దేశాల సార్వభౌ మత్వాన్ని కూడా గౌరవించాలని చెప్పారు. పశ్చిమాసియాలో సంక్షోభాన్ని పరిష్కరి ంచడంలో భారత్ కీలకపాత్ర పోషించాలని రాందేవ్ ఆకాంక్షించారు. 'వసుధైక కుటుంబం' అనే సిద్ధాంతం ఆధారంగా ప్రపంచాన్ని ఏకతా టిపైకి తీసుకురావాలన్న సందేశాన్ని భారత్ ఇస్తూనే ఉండాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయంగా, దౌత్యపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారని కొనియాడారు. ఎవరైనా మధ్యవర్తిత్వంతో యుద్ధం ఆపగలిగితే అది భారతే అన్నారు.

## మంగళూరు పోర్టుకు చేరిన మరో ఎల్పీజీ నౌక.. గ్యాస్ కొరతకు మరికొంత ఉపశమనం



**ఇజ్రాయెల్** :పశ్చిమాసియా దేశాల్లో ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్ ఇజ్రాయెల్ పరస్పర దాడులతో మధ్యప్రాచ్యం దద్దరిల్లు తోంది. ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ నేవీ కమా ండర్ అలీ రెజా ప్రాణాలు కోల్పోయినట్లు వార్త లు వినిపిస్తున్నాయి. ఇంతటి ఉద్రిక్త పరిస్థితుల్లో హర్మూజ్ జలసంధిని దాటి మరో ఎల్పీజీ నౌక భారత్‌కు చేరుకుంది.అపోలో ఓషియన్ పేరుగల నౌక 16000 మెట్రిక్ టన్నుల గ్యా స్‌తో కర్ణాటకలోని మంగళూరు పోర్టుకు వచ్చింది. ప్రస్తుతం ఆ నౌక నుంచి చమురు అన్‌లోడింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. కాగా ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తమ దేశంపై దాడులు చేసినప్పటి నుంచి ఇరాన్ హర్మూజ్ జలసంధిపై పట్టు బిగించింది. ఇజ్రాయెల్, అమెరికా దేశాల నౌకలు జలసంధి దాటేందుకు ప్రయత్నిస్తే బాంబులతో పేల్చేస్తామని హెచ్చరిం చింది. అయితే భారత్ సహా కొన్ని దేశాలకు చెందిన నౌకలకు ఇరాన్ అనుమతి ఇచ్చింది. దాంతో భారత్‌కు చెందిన నౌకలు చేరుకుంటున్నాయి.

శుక్రవారం, మార్చి 27, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఏప్రిల్ 13 నుంచి ఐపీఎల్ రెండో దశ మ్యాచ్‌లు.. సన్‌రైజర్స్‌ను ఢీకొట్టేది ఎవరంటే

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో రెండు రోజుల్లో ఆరంభం కానుంది. తొలి దశ మ్యాచ్‌లకు పది జట్లు సిద్ధమైన వేళ రెండో దశ షెడ్యూల్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడం, కెప్టెన్లతో సమావేశం పూర్తవ్వడంతో బీసీసీఐ(దీజజ×) రెండో దశ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 13 నుంచి రెండో విడత లీగ్ జరగనుండగా మే 24న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం వెల్లడించలేదు.

ఐపీఎల్ సందడికి మరో రెండో రోజులే ఉండడంతో బీసీసీఐ గురువారం కీలక ప్రకటన చేసింది. తొలి విడత ఐపీఎల్‌కు కొనసాగింపుగా రెండో దశ షెడ్యూల్‌ను వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో పాటు



పది ఫ్రాంచైజీల కెప్టెన్లతో సమావేశం పూర్తి కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేసిన బీసీసీఐ గురువారం మ్యాచ్‌ల జాబితా విడుదల చేసింది. ఏప్రిల్ 13 నుంచి రెండో దశ మ్యాచ్‌లు నిర్వహిస్తామని, మే 24న ఫైనల్ ఉంటుందని భారత బోర్డు తెలిపింది. ఎనిమిది డబుల్ హెడర్స్‌రెండో దశలో 12 వేదికల్లో 50 మ్యాచ్‌లు జరుపుతామని బీసీసీఐ పేర్కొంది. వీటిలో ఎనిమిది డబుల్ హెడర్స్ ఉంటాయని, మధ్యాహ్నం 3:30 గంటలకు ఒకటి, రాత్రి 7:30 గంటలకు రెండో గేమ్ ఆడిస్తామని ఫ్రాంచైజీలకు భారత బోర్డు సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం చెప్పలేదు. రెండో దశలో తొలి మ్యాచ్ ఏప్రిల్ 13న సన్‌రై జర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరుగనుంది. పంజాబ్ కింగ్స్ జట్టు తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లో ఆడను ంది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లు ధర్మశాలలో ఉంటాయి. రాజస్థాన్ సొంత గడ్డ అయిన జైపూర్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ చిన్నస్వామిలో మూడు, రాయ్‌పూర్‌లో ఆడనుంది.

# క్షణాల్లో అమ్ముడైన ఆర్సీబీ- సన్‌రైజర్స్ మ్యాచ్ టికెట్లు.. తుది మెరుగులు దిద్దుకుంటున్న ‘చిన్నస్వామి



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ మరో రెండు రోజుల్లో షురూ కానుంది. మార్చి 28న చిన్నస్వామి స్టేడియంలో ఆరంభ మ్యాచ్‌తో వేసవి క్రీడా వినోదం మొదలవ్వనుంది. తొక్కిసలాట ఘటనతో మూత పడిన చిన్నస్వామిలో టికెట్లు హాట్‌కేకుల్లా అమ్మడయ్యాయి. దాదపు పది నెలలకు పైగా క్రికెట్ మ్యాచ్‌లకు నోచుకొని ఈ స్టేడియంలో ఓపెనింగ్ గేమ్ చూసేందుకు అభిమానులు పోటీపడి టికెట్లు కొనుక్కున్నారు. తొక్కిసలాట విషాదం వెంటాడుతున్న వేళ.. కర్నాటక క్రికెట్ సంఘం, ఆర్సీబీ కొత్త యాజమాన్యానికి ఈ మ్యాచ్ సవాల్‌గా మారింది. క్రీడలను.. ముఖ్యంగా క్రికెట్‌ను ఎంతగానో ప్రేమించే బెంగళూరు నగరంలో ఐపీఎల్ సందడికి మరో రెండు రోజుల్లో తెరలేవనుంది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. తాజాగా ఆర్సీబీని రూ.16 వేల కోట్లకు దక్కించుకున్న కొత్త యాజమాన్యం కర్నాటక క్రికెట్ సంఘంతో కలిసి మ్యాచ్‌ను విజయవంతం చేయాలని తీవ్రంగా శ్రమిస్తోంది. 40 వేల మంది సామర్థ్యమున్న స్టేడియంలో భద్రతా పర్యవేక్షణకు బెంగళూరు ఫ్రాంచైజీ అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. బుధవారం ఆర్సీబీ, సన్‌రైజర్స్ మ్యాచ్ టికెట్ల అమ్మకాలను సీఈవో రాజేశ్ మీనన్ ప్రారంభించాడు. సాయంత్రం 4 గంటలకు సేల్ మొదలైన నాలుగు నిమిషాల్లోనే టికెట్లన్నీ అమ్ముడైపోయాయి. కనీస ధర రూ.2,300గా ఉన్నట్టు సమాచారం. టికెట్లు అన్నీ అమ్ముడైనందున మ్యాచ్ నిర్వహణపై బెంగళూరు ఫ్రాంచైజీ, వెంకటేశ్ ప్రసాద్ నేతృత్వంలోని కేఎస్‌సీఏ దృష్టి సారించాయి. అయితే.. స్టేడియంలో కొత్తగా చేపట్టిన నిర్మాణ పరమైన మార్పులు ఇంకా పూర్తి కాలేదు. ఐపీఎల్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వడంతో వేగవంతం చేసింది.

# స్పోర్ట్స్ ఆఫీసర్‌గా రింకూ సింగ్ నియామకం.. యూపీ సర్కార్ 3 కోట్ల ఆర్థిక సాయం

టీమిండియా క్రికెటర్ రింకూ సింగ్. రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా నియమితుడయ్యారు. స్పోర్ట్స్ కోటాలో ఆయనకు యూపీ సర్కార్ ఆ జాబ్ ఆఫర్ చేసింది. ఈ నేపథ్యంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు క్రికెటర్ రింకూ ధన్యవాదాలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని రింకూ షేర్ చేశారు. యూపీ సర్కారు తనకు 3 కోట్ల ఆర్థిక సాయం చేసిందన్నారు. రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా నియమించినందుకు థ్యాంక్స్ చెబుతున్నట్లు ఆ వీడియోలో పేర్కొన్నారు. మంగళవారం జరిగిన అపాయింట్‌మెంట్ లెటర్ పంపిణీ కార్యక్రమానికి రింకూ హాజరుకాలేకపోయారు .ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో ప్రస్తుతం కేకేఆర్



జట్టుతో ప్రాక్టీస్ సెషన్‌లో ఉన్నాడు. త్వరలోనే లక్నోకు వచ్చి సీఎంను కలుస్తానని, ఆయన ఆశీర్వాదం తీసుకోనున్నట్లు చెప్పారు. ఐపీఎల్ ఫ్రాంచైజీతో ఉన్న ఒప్పందం ప్రకారం సెర్మనీకి రింకూ రాలేకపోయినట్లు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఆర్పీ సింగ్ తెలిపారు. లక్నోలో ఉన్న స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆఫీసులో రింకూ విధులు నిర్వహిస్తారన్నారు. అయితే టీమిండియాతో ఆడే షెడ్యూల్‌ను పరిగణలోకి తీసుకుని రింకూకు అడ్మినిస్ట్రేట్ విధులను అప్పగించనున్నట్లు చెప్పారు. ఇటీవల టీ20 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులో రింకూ సింగ్ సభ్యుడిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలోనే ఆయన తండ్రి మరణించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌తో రింకూ ఎంగేజ్మెంట్ జరిగింది. ఇక ఈ ఏడాది కేకేఆర్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా కూడా రింకూ నియమితుడయ్యాడు.

# బంగారం మళ్ళీ పెరిగింది: తులం ఈ రోజు ఎంత కారణాలేంటి

పసిడి ప్రియులకు మళ్ళీ చేదు వార్త. గత కొద్ది రోజులుగా ఊగిసలాడుతున్న బంగారం ధరలు గురువారం స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న అనిశ్చిత పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ బులియన్ మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. గురువారం (మార్చి 26) దేశవ్యాప్తంగా బంగారం ధరలు మరోసారి పెరుగుదల దిశగా సాగాయి. గత కొద్ది రోజులుగా ఊగిసలాడుతున్న పసిడి ధరలు నేడు స్వల్పంగా పుంజుకోవడంతో కొనుగో లుదార ుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రధానంగా 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర తులానికి (10 గ్రాములు) రూ.220 మేర పెరిగి రికార్డు స్థాయిలకు చేరువలో ట్రేడ్ అవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో



బంగారం ధరలు ఒకే రీతిన పెరిగాయి. నేడు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.220 పెరిగి రూ.1,46,890 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, ఆభరణాల తయారీలో ఎక్కువగా వాడే 22 క్యారెట్ల పసిడి ధర రూ.200 పెరిగి రూ.1,34,650 పలుకుతోంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.160 వృద్ధి చెంది రూ.1,10,170కి చేరింది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఈ పెరుగుదల మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మెట్రో నగరాల్లో ధరల హోరు..దేశంలోని ఇతర ప్రధాన మెట్రో నగరాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో కూడా 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,890 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అయితే, దేశ రాజధాని ఢిల్లీలో కొంత అదనంగా రూ.1,47,040 వద్ద ట్రేడ్ అవుతుండగా, చెన్నైలో దేశంలోనే అత్యధికంగా రూ.1,49,130 పలుకుతుండటం గమనార్హం. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,46,940గా నమోదైంది. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల దృష్ట్యా నగరాల మధ్య ఈ స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నా

# స్వదేశంలో టీమిండియా నెక్స్ట్ టోర్నీలివే.. బీసీసీఐ షెడ్యూల్ ప్రకటన

గత కొంతకాలంగా టీ20 వరల్డ్ కప్ తో పాటు స్వదేశంలో వరుస సిరీస్ లతో బిజీగా గడిపిన టీమిండియా ఈ ఏడాది కూడా బిజీ షెడ్యూల్ తోనే గడపబోతోంది. ఈ మేరకు ఈ ఏడాది టీమిండియా వచ్చే సీజన్ లో ఆడే సిరీస్ ల షెడ్యూల్ ను ఇవాళ బీసీసీఐ (దీజజ×) విడుదల చేసింది. ఇందులో స్వదేశంలో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వేతో ఆడే సిరీస్ లతో పాటు ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కూడా ఉన్నాయి. దీంతో మరో బిజీ సీజన్ కు టీమిండియా క్రికెటర్లు సిద్ధం కావాల్సి ఉంది.

ఇందులో ముందుగా భారత్ లో వెస్టిండీస్ పర్యటన ఉంది. ఇందులో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ లు ఉన్నాయి. సెప్టెంబర్ 27న తిరువనంతపురం, సెప్టెంబర్ 30న గౌహతి, అక్టోబర్ 3న న్యూ చండీఘడ్ లో వన్డే మ్యాచ్ లు ఉంటాయి. అలాగే అక్టోబర్ 6,9, 11,



14,17 తేదీల్లో లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో టీ20 మ్యాచ్ లు ఉంటాయి. అనంతరం శ్రీలంక భారత్ కు వస్తుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉన్నాయి.

డిసెంబర్ 13న ఢిల్లీలో తొలి వన్డేతో శ్రీలంక సిరీస్ ప్రారంభమవుతుంది. అనంతరం 16న బెంగళూరులో, 19న అహ్మదాబాద్ లో రెండు,మూడు వన్డేలుంటాయి. ఇవి ముగిశాక 22, 24, 27 తేదీల్లో రాజ్ కోట్, కటక్, పూణేలో మూడు టీ20 మ్యాచ్ లు ఉంటాయి. అనంతరం జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్ ఉంటుంది. కోల్ కతాలో జనవరి 3న తొలి వన్డే ఉంటుంది. తర్వాత హైదరాబాద్ లో జనవరి 6న, ముంబైలో జనవరి 9న రెండు, మూడు వన్డేలు ఉంటాయి. ఇవి ముగియగానే ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. జనవరి 21న నాగ్‌పూర్ లో తొలిటెస్టు, 29న చెన్నైలో రెండో టెస్టు, ఫిబ్రవరి 11న గౌహతిలో మూడో టెస్టు, ఫిబ్రవరి 19న రాంచీలో నాలుగో టెస్టు, ఫిబ్రవరి 27న అహ్మదాబాద్ లో ఐదో టెస్టు ప్రారంభమవుతాయి.

# ఎవరైనా భారత్‌కు ఆడొద్దని అనుకుంటారా.. నా దృష్టంతా పునరాగమనంపైనే..

భారత సీనియర్ జట్టుకు ఆడాలని కలలు కంటున్న కుర్రాళ్లు ఐపీఎల్(ఖ్రూా)లో చెలరేగేందుకు సిద్ధమవుతున్నారు. అదిరే ఆటతో సెలెక్టర్ల కంట్లో పడి టీమిండియా జెర్సీ వేసుకోవాలని కొందరు తహతహ లాడుతున్నారు. ఒకప్పుడు ఓపెనర్‌గా ఆడిన పృథ్వీ షా సైతం మెరుపు బ్యాటింగ్‌తో పునరాగమనం చేయాలని భావిస్తున్నాడు. ఐపీఎల్‌కు సన్నద్ధమవుతున్న షాను పలకరించగా ‘భారత జట్టుకు ఆడకూ డదని అనుకుంటారా. నేనే అంతే’ అని బదులిచ్చాడు. ఫామ్‌లేమికి తోడు క్రమశిక్షణ కరువవ్వడంతో భారత జట్టుకు ఆపై రంజీలకు దూరమైన పృథ్వీ షా పునరాగమనంపై దృష్టి సారించాడు. ఐపీఎల్‌లో దంచేసి మళ్లీ టీమిండియా జెర్సీ ధరించాలనే పట్టుదలతో ఉన్నాడీ చిచ్చరపిడుగు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగనున్న షా ఈసారి తనదైన ఆట చూపిస్తానని అంటున్నాడు. ‘పునరాగమనం గురించి ఆలోచి



ంచకు ంటే నేను క్రికెట్ ఆడడంలో అర్థమే లేదు. నేను మళ్లీ భారత జట్టుకు ఎంపికవ్వాలనే కసితోనే ఆడుతున్నా. ఎవరైనా ఇండియాకు ఆడకూడదని అనుకుంటారా? నేను అంతే. అందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నా. నిరుడు నేను నా జీవితాన్ని ఆస్వాదిం చాను. మెదడును ప్రశాంతంగా ఉంచు కునేందుకు రెండు మూడు పర్యటనలకు వెళ్లా. ఆ తర్వాత మళ్లీ బ్యాట్ అందుకున్నా. ప్రాక్టీస్ మొదలెట్టాను. మునపటికంటే మూడింతలు ఎక్కువగా కష్టపడుతున్నా. అయితే.. గత రెండు సీజన్లు నేను గొప్పగా ఆడలేదు. ఓపెనర్‌గా నా నుంచి చాలా ఆశించారు. కానీ, నేను విఫలమయ్యాను. ఈసారి మాత్రం దూకుడుగా ఆడతాను’ అని పృథ్వీ షా వెల్లడించాడు. పద్దెనిమిదో సీజన్‌లో ఈ విధ్వంసక ఆటగాడిని ఎవరూ కొనలేదు. పంతొమ్మిదో సీజన్‌కు కూడా షాను తొలుత కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ కనీస ధర రూ.50 లక్షలకు అతడిని దక్కించుకుంది. పంతొమ్మిదో సీజన్ కోసం ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనే ముందు ‘కొన్ని కథలు ముగియవు. మళ్లీ మొదలవుతాయి. ఢిల్లీ.. మీ అబ్బాయి సొంతగూటికి వచ్చేశాడు’ అని పోస్ట్ పెట్టిన షాభారత జట్టుకు దూరమైనా.. దేశవాళీలో మెరుస్తున్న పృథ్వీ షా త్వరలోనే ఇంటివాడు కాబోతున్నాడు.

# హైదరాబాదీలకు గుడ్‌న్యూస్.. ఉప్పల్‌లో టీమిండియా టీ20, వన్డే మ్యాచ్ ఖరారు



రికార్డు స్థాయిలో మూడోసారి పొట్టి ప్రపంచకప్‌తో చరిత్ర సృష్టించిన భారత జట్టు ఐపీఎల్ తర్వాత బిజీగా ఉండనుంది. టీమిండియా 2026-27 సీజన్‌లో తీరిక లేకుండా మ్యాచ్‌లు ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ తలపడనుందని గురువారం బీసీసీఐ తెలిపింది. ఇవి మొత్తం 22 మ్యాచ్‌లు ఉండగా.. వీటిలో రెండింటికి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంవేదికవ్వనుంది. బెంగళూరు, గువాహటి, అహ్మదాబాద్, రాంచీలోనూ భారత జట్టు రెండేసి మ్యాచ్‌లు ఆడనుంది. స్వదేశంలో అదిరే ఆటతో పొట్టి వరల్డ్‌కప్‌ను ముద్దాడిన టీమిండియా వచ్చే వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ఈ ఏడాది కీలక మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లతో శుభ్‌మన్ గిల్ సేన ముందంజ వేయాలనే కసితో ఉంది. 2026-27 సీజన్ విషయానికొస్తే.. సొంతగడ్డపై 22 మ్యాచ్‌లతో ప్రేక్షకులను అలరించనుంది. మూడు ఫార్మాట్ల పరంగా చూస్తే 5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లు ఉన్నాయంతే. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు దూరమైన హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రెండు గేమ్స్ జరుగను న్నాయి. ద్వైపాక్షికి సిరీస్ కోసం సెప్టెంబర్‌లో భారత్‌కు వెస్టిండీస్ జట్టు రాబోతుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల కోసం కరీబియన్ జట్టు సెప్టెంబర్ -- అక్టోబర్‌లో ఇండియాలో ఉండనుంది. తిరువనంతపురం, గువాహటి, న్యూ ఛండీగఢ్ మూడు వన్డేలకు వేదికలుగా ఎంపికయ్యాయి. లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో భారత్, విండీస్ జట్లు టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ అనంతరం డిసెంబర్ 13 నుంచి 27 వరకూ శ్రీలంకతో మూడేసి వన్డేలు, టీ20లు ఆడనుంది టీమిండియా. ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో వన్డేలు.. రాజ్‌కోట్, కటక్, పుణేలో పొట్టి క్రికెట్‌లో ఆతిథ్య భారత్‌ను లంక ఢీకొట్టనుంది. జింబాబ్వేతో వన్డేకొత్త ఏడాది(2027)ఇండియాకు రానుంది.


# ఐపీఎల్ 2026 ఓపెనింగ్ సెర్మనీ లేనట్లే.. మరో భారీ ప్లాన్ వేసిన బీసీసీఐ

ఐపీఎల్ 2026 సీజన్ శనివారం నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఓపెనింగ్ సెర్మనీ లేకుండానే ఈసారి ఆ మెగా టోర్నీని ప్రారంభించనున్నారు. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో హైదరాబాద్, బెంగుళూరు జట్ల మధ్య తొలి ఫైట్ జరగనున్నది. ఇక గత ఏడాది విక్టరీ పరేడ్ సమయంలో పెను విషాద ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ జట్టు ర్యాలీకి వేల సంఖ్యలో జనం రావడంతో తొక్కిసలాట జరిగింది. ఆ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.



ఆ అభిమానుల స్మృతికి నివాళిగా ఈసారి ప్రారంభం వేడుకలను నిర్వహించడం లేదని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. సాంస్కృతిక, వినోద వేడుకలను చేపట్టడం లేదని ఆ అధికారి చెప్పారు. కానీ ఐపీఎల్ క్లోజింగ్ సెర్మనీ కోసం మాత్రం భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐతో పాటు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఘనంగా క్లోజింగ్ సంబరాలను నిర్వహించాలని భావిస్తున్నట్లు ఓ మీడియా తన కథనంలో రాసింది. 2025లో కోల్‌కతాలో ఓపెనింగ్ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించారు. షారూక్ ఖాన్, శ్రేయాస్ ఘోషల్, కరన్ అజులా ఆ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే.

# నన్ను చూసి చాలా మంది నవ్వుకున్నారు: విజయ్ మాల్యా



ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు సుమారు 16600 కోట్లకు అమ్ముడుపోయిన విషయం తెలిసిందే. ఆదిత్య బిర్లా గ్రూపు, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూపు, బోల్ట్ వెంచర్స్, బ్లాక్‌స్టోన్, బీఎక్స్‌పీఈ సంస్థలు కలిసి ఆర్సీబీని సొంతం చేసుకున్నాయి. అయితే ఈ నేపథ్యంలో ఆర్సీబీ ఒరిజినల్ ఓనర్, పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా స్పందించారు. ఎక్స్ వేదిక ఆయన కొత్త ఓనర్స్‌కు కంగ్రాట్స్ చెప్పారు. కొత్త జర్నీ ప్రారంభిస్తున్నందుకు బెస్ట్ విషెస్ తెలిపారు. 2008లో ఆర్సీబీని 450 కోట్లకు కొనుగోలు చేశానని, ఆ సమయంలో చాలా మంది నన్ను చూసి నవ్వుకున్నారని, తన పెట్టుబడిని వృథా ప్రాజెక్టు అని విమర్శించినట్లు మాల్యా తన ట్వీట్‌లో తెలిపారు. రాయల్ ఛాలెంజ్ బ్రాండ్‌మీదున్న అభిమానంతో తన ఫ్రాంచైజీకి ఆర్సీబీ అని పేరు పెట్టినట్లు చెప్పారు. 450 కోట్లు పెట్టుబడి పెట్టిన సంస్థ ఇప్పుడు 16 వేల కోట్లకు అమ్ముడుపోవడం చాలా సంతోషాన్నిస్తోందన్నారు. నా డీఎన్‌ఏలో ఆర్సీబీ ఎప్పుడూ భాగమై ఉంటుందని, తన జ్ఞాపకాలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. యువ క్రికెటర్ విరాట్ కోహ్లిని ఎంపిక చేసుకున్నామని, ఇప్పుడు అతను ప్రపంచంలోనే ఉత్తమ క్రికెటర్‌గా నిలిచాడదన్నారు. నా కష్ట సుఖాల్లో నాతో ఉన్న ఆర్సీబీ ఫ్యాన్స్‌కు ప్రత్యేకంగా థ్యాంక్స్ చెబుతున్నట్లు తెలిపారు. మునుముందు కూడా ఆర్సీబీకి సపోర్టు ఇవ్వాలన్నారు.

# భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లు. లీటర్ పై ఏకంగా...

దేశంలోని వాహనదారులకు ప్రైవేట్ చమురు దిగ్గజం ‘నయారా ఎనర్జీ’ భారీ షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో, పెరిగిన ఉత్పాదక వ్యయాల భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేయాలని కంపెనీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా దాదాపు 7 వేలకు పైగా పెట్రోల్ పంపులను నిర్వహిస్తున్న నయారా, పెట్రోల్ ధరను లీటరుకు రూ.5, డీజిల్ ధరను లీటరుకు రూ.3 మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. స్థానిక పన్నుల ప్రభావంతో కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు లీటరుకు రూ.5.30 వరకు ఉండటం గమనార్హం. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం భారత ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తోంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత అంతర్జాతీయ చమురు ధరలు ఏకంగా 50 శాతం మేర పెరిగాయి. ఒక దశలో బ్యారెల్ ముడి చమురు ధర ఖుణ 119కి చేరినప్పటికీ, ప్రస్తు తం ఖుణ 100 వద్ద కొనసాగుతోంది.




హోర్ముజ్ జలసంధి వద్ద రవాణా అంతరాయాలు, బీమా సంస్థల వెనకడుగు వంటి పరిణామాలు సరఫరా గొలుసును దెబ్బతీశాయి. భారత్ తన చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుండటంతో ఈ ప్రభావం తీవ్రంగా ఉంది. దేశీయ మార్కెట్‌లో 90 శాతం వాటాను కలిగి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీ బీపీసీఎల్ హెచ్‌పీసీఎల్ మాత్రం సామాన్యుడిపై భారం పడకుండా సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలను యథాతథంగా ఉంచాయి. అయితే, ప్రభుత్వ మద్దతు లేని నయారా వంటి ప్రైవేట్ సంస్థలు పెరుగుతున్న నష్టాలను భరించలేక ధరల పెంపు వైపు మొగ్గు చూపాయి. ప్రైవేట్ రిటైలర్లకు ప్రభుత్వం నుంచి ఎటువంటి నష్టపరిహారం పేర్కొంటున్నాయి.

# ‘ధురంధర్2’ దెబ్బకు ‘పుష్ప2’ రికార్డులు గల్లంతు

రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డులు సృష్టిస్తోంది. సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ డ్రామా, విడుదలైన ఏడో రోజే సరికొత్త చరిత్ర సృష్టించి, ట్రేడ్ వర్గాలను విస్మయపరిచింది. కేవలం హిందీ వెర్షన్‌లో బుధవారం ఒక్కరోజే దాదాపు 47 కోట్ల రూపాయల వసూళ్లు సాధించి, మొదటి బుధవారం అత్యధిక కలెక్షన్లు రాబట్టిన ఇండియన్ సినిమాగా రికార్డులకెక్కింది. గతంలో ఏ హిందీ సినిమా కూడా ఈ స్థాయి ప్రభంజనాన్ని సృష్టించలేదు.

పాత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి‘ధురంధర్’ స్పీడ్‌కు బాక్సాఫీస్ రికార్డుల సమీకరణాలు మారిపోతున్నాయి. ఇప్పటివరకు మొదటి బుధవారం అత్యధిక వసూళ్లలో అగ్రస్థానంలో ఉన్న విక్కీ కౌశల్ హిస్టారికల్ మూవీ ‘ఛావా’ (రూ.32.40 కోట్లు) ఇప్పుడు రెండో స్థానానికి పడిపోయింది. అలాగే, సన్నీ డియోల్ నటించిన ‘గదర్ 2’ (రూ.32.37 కోట్లు) మూడో స్థానానికి పరిమితమైంది. రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్, ఆదిత్య ధర్ టేకింగ్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తుండటంతో పాత రికార్డులన్నీ తుడిచి పెట్టుకుపోతున్నాయి.అన్నింటికన్నా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ రికార్డుల దెబ్బకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప 2’ టాప్–3 నుండి కిందికి పడిపోయింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ‘పుష్ప 2: ది రూల్’ హిందీ వెర్షన్ బుధవారం నాడు రూ.31.50 కోట్లు వసూలు చేసి మూడో స్థానంలో ఉండేది, కానీ ఇప్పుడు ధురంధర్ 2 ధాటికి నాలుగో స్థానానికి పడిపోయింది. రణ్‌బీర్ కపూర్ నటించిన ‘యానిమల్’ (రూ.30.45 కోట్లు) ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. పుష్ప వంటి భారీ పాన్–ఇండియా సినిమా రికార్డునే రణ్‌వీర్ సింగ్ బ్రేక్ చేయడం ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొత్తానికి,



‘ధురంధర్ 2’ కేవలం ఒక స్పై థ్రిల్లర్‌గానే కాకుండా బాక్సాఫీస్ వద్ద ఒక కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమా సాధిస్తున్న కలెక్షన్ల లెక్కలు చూస్తుంటే, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ రికార్డులను తిరగరాయడం ఖాయమనిపిస్తోంది. లాంగ్ రన్‌లో ఇంకెన్ని సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# నకిలీ పత్రాలతో నమ్మించి బురిడీ.. రియల్ ఎస్టేట్ ముఠా చేతిలో మోసపోయిన దర్శకుడు

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీనువైట్ల రియల్ ఎస్టేట్ ముఠా చేతిలో చిక్కుకుని భారీగా నష్టపోయినట్లు తెలుస్తుంది. వికారాబాద్ జిల్లా కద్మూర్ ప్రాంతంలో లాభదాయకమైన భూమి ఉందంటూ నమ్మబలికిన ఒక కేటుగాళ్ల ముఠా, ఆయనతో పాటు ఆయన మేనకోడలు శ్వేతను దారుణంగా వంచించారు. 2019లో మొదలైన ఈ వ్యవహారంలో, నిందితులు అత్యంత పక్కాగా ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి, ఆ భూమి తమదేనని నమ్మించి వారిని బురిడీ కొట్టించారు. ఆ పత్రాలు అసలైనవేనని భావించిన శ్రీనువైట్ల, సదరు ముఠాతో ఒప్పందం కుదుర్చుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ఏకంగా రూ.కోటి భారీ మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తుంది. అయితే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత తీరా ఆరా తీయగా, తాము కొనుగోలు చేసిన భూ మికి, అమ్మిన వ్యక్తులకు ఎలాంటి



సంబంధం లేదని, నకిలీ పత్రాలతో తమను మోసం చేశారని ఆయన ఆలస్యంగా గుర్తించారు. పక్కా పథకం ప్రకారం జరిగిన ఈ కుట్రపై శ్రీనువైట్ల హైదరాబాద్ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ భారీ స్కామ్ వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకునేందుకు పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# సినిమా చూశాక మీ ఈఎమ్ఐలు తగ్గించుకుంటారు.. ‘కార్మేని సెల్వం’ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సముద్రఖని ఆసక్తికర వ్యాఖ్యలు

పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాణంలో, దర్శకుడు రామ్ చక్రి తెరకెక్కించిన ద్విభాషా చిత్రం ‘కార్మేని సెల్వం’ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. విలక్షణ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఒక కీలక పాత్రను పోషించారు. ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ భాషల్లో పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుక గురువారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సముద్రఖనితో గతంలో పనిచేసిన తెలుగు దర్శకులు శివ ప్రసాద్, ధనరాజ్, తేజ కాకుమాను అతిథులుగా హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సముద్రఖని మాట్లాడుతూ, సమాజంలో ప్రతి మధ్యతరగతి వ్యక్తి ఎదుర్కొనే



ఆర్థిక ఇబ్బందులను, ముఖ్యంగా ఈఎమ్ఐల భారాన్ని ఈ చిత్రంలో చాలా సహజంగా చూపించామని పేర్కొన్నారు. “మనం జీవితాన్ని చూసే కోణాన్ని బట్టి మన సంతోషం ఆధారపడి ఉంటుంది. ఈ సినిమా చూసి థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ తమ అప్పులను, ఈఎమ్ఐలను తగ్గించుకోవాలని ఆలోచిస్తారు. మనపై ఉన్న ఆర్థిక భారాలను తగ్గించు కున్నప్పుడే మన కలలను నిజం చేసుకోగలం” అని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు రామ్ చక్రి ఈ కథను ఎంతో ఇంటెన్స్‌గా మలిచారని, లక్ష్మీ ప్రియా మరియు అభినయల నటన ప్రేక్షకులను కట్టిపడేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చిత్ర దర్శకుడు రామ్ చక్రి మాట్లాడుతూ, సముద్రఖని గారి లాంటి గొప్ప నటుడితో పనిచే యడం గర్వంగా ఉందన్నారు. ప్రతి సామాన్య కుటుంబానికి కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రాన్ని రూపొంది ంచా మని, అప్పులు లేని జీవితం ఎంత ఆనందంగా ఉంటుందో ఈ సినిమా ద్వారా సందేశం ఇస్తున్నామని తెలిపారు. సంగీత దర్శకుడు రామానుజం మ్యూజిక్‌ను ఒక సేవలా భావించి అద్భుతమైన స్వరాలు అం దిం చారని కొని యాడారు. నిర్మాత అరుణ్ రం గరాజులు మాట్లాడుతూ, పీవీఆర్ ఐనాక్స్ వంటి పెద్ద సంస్థ తమ చిత్రానికి డిస్ట్రిబ్యూషన్ పార్ట్ నర్‌గా ఉం డటం సంతోషకరమని, అన్నారు.

# ‘పెద్ది’ షూటింగ్‌లో రామ్ చరణ్‌కు గాయం .. చిరంజీవి పోస్ట్‌తో ఊపిరి పీల్చుకున్న అభిమానులు


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ షూటింగ్‌లో గాయపడ్డాడన్న వార్త అభిమానులను ఎంతగా కలవరపరిచిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ‘పెద్ది’ సినిమా చిత్రీకరణ సమయంలో ఆయన కంటికి గాయం కావడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై మెగా స్టార్ చిరంజీవి స్వయంగా స్పందిస్తూ సోషల్ మీడియా ద్వారా హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. “ఈ క్లిష్ట సమయంలో చరణ్ కనురెప్పకు అత్యంత నైపుణ్యంతో చికిత్స అందించిన వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు. మొదట కొంత ఆందోళన ఉన్నప్పటికీ, వైద్యుల భరోసా మాకు ధైర్యం ఇచ్చింది. ప్రస్తుతం అంతా సవ్యంగానే ఉంది” అని ఆయన పేర్కొన్నారు.

చిరంజీవి చేసిన ఈ ప్రకటనతో మెగా



అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. సోషల్ మీడియాలో చరణ్ త్వరగా కోలుకోవాలని కోరుతూ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున పోస్టులు చేస్తున్నారు. ఇక ‘పెద్ది’ సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రాన్ని దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నా రు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే శివరాజ్ కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గాయం కారణంగా రామ్ చరణ్ కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోనున్నప్పటికీ, షూటింగ్ షెడ్యూల్‌లో పెద్ద మార్పులు లేకుండా ముందుకు తీసుకెళ్లాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న సినిమా విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు కొనసాగిస్తున్నారు.ఇది చిన్న గాయం అయినప్పటికీ, అభిమానుల్లో ఆందోళన కలిగించిన ఈ ఘటనపై స్పష్టత రావడంతో ఇప్పుడు అందరూ చరణ్ త్వరగా కోలుకుని తిరిగి షూటింగ్‌లో పాల్గొనాలని ఆశిస్తున్నారు. ఇక రీసెంట్‌గా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా తన సోషల్ మీడియా వేదికగా చరణ్ గాయం గురించి ట్వీట్ చేయడం మనం చూశాం.

# రవితేజ ‘వెంకీ’ కి 22 ఏళ్లు.. శ్రీనువైట్ల ఎమోషనల్ పోస్ట్




మాస్ మాహారాజ రవితేజ కెరీర్‌లో ఆల్ టైమ్ క్లాసిక్ హిట్లలో ఒకటిగా నిలిచిన ‘వెంకీ’ సినిమా విడుదలై నేటికి 22 ఏళ్లు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నాడు. వెంకీ సినిమా కేవలం ఒక చిత్రం మాత్రమే కాదని, స్నేహితులు మరియు ఆత్మీయులతో కలిసి సాగిన ఒక మర్చిపోలేని మధుర ప్రయాణమని ఆయన గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా ఈ సినిమా మేకింగ్ వెనుక ఉన్న కష్టాన్ని వివరిస్తూ.. మొత్తం 70 రోజుల షూటింగ్ షెడ్యూల్‌లో, దాదాపు 40 రాత్రులు వరుసగా షూటింగ్ చేశామని వెల్లడించారు. తెరపై సహజమైన ‘నైట్ ఎఫెక్ట్’ రావడం కోసమే ఇలా చేశామని, హీరో రవితేజ అందించిన తిరుగులేని మద్దతు మరియు అంకితభావం వల్లే ఇది సాధ్యమైందని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శ్రీనువైట్ల, సినిమా విడుద లైనప్పుడు అలాగే ఇటీవల రీ–రిలీజ్ అయినప్పుడు కూడా ప్రేక్షకులు చూపించిన అంతులేని ప్రేమ తమను ఎంతో ఉత్సాహపరిచిందని అన్నారు. రవితేజ, స్నేహ జంటగా నటించిన ఈ సినిమాలో గజాలాగా బ్రహ్మానందం, ఎమ్మెస్ నారాయణల కామెడీ ట్రాక్స్, ముఖ్యంగా రైలు ప్రయాణంలో వచ్చే కామెడీ సీక్వెన్స్ ఇప్పటికీ మీమ్స్ మరియు సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.


# మెగా ఫ్యామిలీపై అన్నా ఎమోషనల్ పోస్ట్ ..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల సోషల్ మీడియాలో అడుగుపెట్టడంతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రీసెంట్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన ఆమెకు మొదటి రోజే అద్భుతమైన స్పందన లభించింది. అకౌంట్ ప్రారంభించిన కొన్ని గంటల్లోనే లక్షల్లో ఫాలోవర్స్ చేరడం విశేషంగా మారింది.అన్నా కొణిదెల చేసిన పోస్టులు అభిమానులను ఆకట్టు కుంటున్నాయి. ముఖ్యంగా ఆమె రీసెం ట్‌గా షేర్ చేసిన ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భర్త కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని వివరించిన ఆమె, మెగాస్టార్ చిరంజీవి, నాగబాబుల గురించి ప్రత్యేకంగా స్పందించారు.దాదాపు పదిహేనేళ్ల క్రితం ఈ కుటుంబంలోకి వచ్చినప్పుడు ఎలా కలిసిపోవాలో తెలియలేదు. ఎవరిని ఏమని పిలవాలో కూడా అర్థం కాలేదు. అందుకే నా భర్తను అనుసరించి అన్నయ్య, చిన్న అన్నయ్య అని పిలవడం ప్రారంభించాను. మొదట అది



మాట మాత్రమే... కానీ తర్వాత అది నా మనసులోని భావంగా మారింది. నాకు సోదరుడు లేకపోయినా, జీవితం నాకోసం ఇద్దరిని ఇచ్చింది అంటూ ఆమె భావోద్వేగంగా రాసుకొ చ్చారు. ఈ పోస్ట్ మెగా అభిమానులను కదిలించడంతో పాటు, కుటుంబ విలువలను ప్రతిబింబిస్తోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె మొదటి పోస్టు తన వ్యక్తిగత పరిచయం గురించి ఉండగా, రెండో పోస్టులో పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంది.తన బయోలో “రష్యన్ హార్ట్, ఇండియన్ సోల్” అని పేర్కొన్న అన్నా, రష్యాలో జన్మించి భారతీయ కుటుం బంలో భాగమై రెండు సంస్కృతులను అనుస రిస్తూ జీవిస్తున్నానని వెల్లడించారు. ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని తెలిపారు. సోషల్ మీడియాలోకి రావాలని చాలా కాల ంగా అనుకుంటున్నానని, ఇప్పుడు సరైన సమయం అనిపించిందని ఆమె పేర్కొన్నారు. మెగాస్టార్ ఆశీస్సులు, తన భర్త పవన్ కళ్యాణ్ మద్దతుతో ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారం భిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆమె అకౌంట్‌కు ఫాలోవర్స్ వేగంగా పెరుగు తుండగా, రాబోయే రోజుల్లో మరింత యాక్టి వ్‌గా ఉంటారని, సోషల్ మీడియాలో రికార్డు స్థాయిలో ఆదరణ పొందే అవకాశముందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా అన్నా కొణిదెల ఎంట్రీ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు.

# శ్రీరామనవమి కానుకగా ‘వాల్మీకి రామాయణం’ ఫస్ట్ లుక్ విడుదల




భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్ ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం ‘వాల్మీకి రామాయణం’. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీఆకట్టుకుంటోంది.

# ‘సుయోధన’తో సరికొత్త అనుభూతిని పంచబోతున్న ప్రియదర్శి, సాయి కుమార్.. ఈ నెల 27న గ్రాండ్ రిలీజ్

ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై బోసుబాబు నిడుమోలు నిర్మించిన వినూత్న చిత్రం ‘సుయోధన’ విడుదలకు సిద్ధమైంది. వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్లుగా నటించగా, డైలాగ్ కింగ్ సాయి కుమార్ మరియు సీనియర్ నటి ప్రేమ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ లక్ష్మి పిక్చర్స్ సంస్థ ద్వారా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న సందర్భంగా, హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ–రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం సినిమా విశేషాలను పంచుకుంటూ, ప్రేక్షకులలో అంచనాలను భారీగా పెంచింది.ఈ సందర్భంగా హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, తాను చేసే ప్రతి సినిమా ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వాలనే తాపత్రయపడతానని, ‘సుయోధన’ కథ విన్నప్పుడే ఇందులో ఏదో కొత్తదనం ఉందనిపించిందని తెలిపారు. ఈ చిత్రంలో తాను ‘ఫోలే ఆర్టిస్ట్’ (సౌండ్ ఎఫెక్ట్స్ క్రియేటర్) పాత్రలో కనిపిస్తానని, ఈ సినిమా కోసం ఎన్నో కొత్త



విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. సాయి కుమార్ గారు సుయోధన పాత్రకు ప్రాణం పోశారని, ఆయన కాకుండా ఆ పాత్రకు మరెవరూ సెట్ అవ్వరని కొనియాడారు. హాలీవుడ్ క్లాసిక్ ‘డ్యూన్’ తరహాలో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించారని, ప్రేక్షకుల ఊహకు అందని ట్విస్టులతో సినిమా ఆకట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.డైలాగ్ కింగ్ సాయి కుమార్ మాట్లాడుతూ, తన 11 ఏళ్ల వయసులో నాటకంలో దుర్యోధనుడిగా నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మళ్లీ ఇన్నాళ్లకు ఈ చిత్రంలో ‘సుయోధన’ అనే పవర్‌ఫుల్ పాత్రను పోషించడం సంతోషంగా ఉందన్నారు. నెక్స్ట్ ఏం జరుగుతుందనే ఉత్కంఠను రేకెత్తించేలా దర్శకుడు మాధవ్ రెడ్డి ఈ కథను మలిచారని, ప్రియదర్శికి ఉన్న క్రేజ్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని పేర్కొన్నారు. దర్శకుడు వై ఎస్ మాధవ్ రెడ్డి మాట్లాడుతూ, తాను దర్శకుడు సుకుమార్ గారి ‘1 నేనొక్కడినే’ సినిమా స్ఫూర్తితో ఈ కథను రాసుకున్నానని తెలిపారు. సౌండ్ అనేది ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తుందని, బడ్జెట్ పరిమితులు ఉన్నప్పటికీ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి అద్భుతమైన సెట్టింగ్స్ వేసి సినిమా స్థాయిని పెంచారని చెప్పారు.నిర్మాత బోసుబాబు నిడుమోలు మాట్లాడుతూ, సాంకేతిక నిపుణులే ఈ సినిమాకు వెన్నెముక అని ప్రశంసించారు. ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ గారు ఎడిటింగ్‌తో పాటు సినిమా నిర్మాణంలోని ప్రతి దశలోనూ అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. హీరోయిన్ ద్రిషిక చందర్ తను పోషించిన ‘సుమిత’ పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ, గతంలో ప్రియదర్శి నటించిన ‘బలగం’, ‘కోర్ట్’ సినిమాలు సాధించిన వసూళ్లను ‘సుయోధన’ మించిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, నటుడు దేవిప్ర సాద్ తదితరులు పాల్గొన్న ఈ వేడుక అత్య ంత ఉత్సాహంగా సాగింది. శ్రీరామ నవమి కానుకగా యూనిట్ కోరింది.

# థాయ్‌లాండ్‌లో బడ్డీమూన్ ఎంజాయ్ చేస్తున్న రష్మిక విజయ్ జంట..లగ్జరీ విల్లా ఖరీదు తెలిస్తే ఉలిక్కిపడతారు



టాలీవుడ్ క్యూట్ కపుల్ రష్మిక, విజయ్ దేవరకొండ వివాహం అనంతరం ఇప్పుడు తమ జీవితాన్ని హాయిగా ఎంజాయ్ చేస్తున్నారు. గత నెలలో ఉదయ్‌పూర్‌లో అత్యంత సన్నిహితుల మధ్య వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట, ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో స్నేహితులతో కలిసి ‘బడ్డీమూన్’ ట్రిప్‌లో భాగంగా విహరిస్తోంది. ఈ ట్రిప్‌కు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా రష్మిక తన సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోలో, విజయ్‌ను “నా భర్త” అని పిలవడం తనకు ఇంకా కొత్తగానే అనిపిస్తోందని ముచ్చటగా చెప్పింది. ఈ వీడియోలో ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేయడం, సరదాగా డ్యాన్స్ చేయడం, భవిష్యత్తు గురించి మాట్లాడుకోవడం వంటి క్షణాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఐదేళ్ల తర్వాత మనం ప్రపంచం మొత్తం తిరుగుతూ ఇలాంటి అందమైన ప్రదేశాలను అన్వేషిస్తుంటాం అంటూ రష్మిక చెప్పిన మాటలు నెటిజన్లను మరింత ఆకర్షిస్తున్నాయి. ఈ జంట థాయ్‌లాండ్‌లోని ప్రసిద్ధ ద్వీపం కో సమూయ్‌లో ఉన్న ‘కో కూన్’ అనే విలాసవంతమైన విల్లాలో బస చేస్తోంది. చావెంగ్ నోయి కొండలపై ఉన్న ఈ విల్లా ఆధునిక డిజైన్, ప్రకృతి అందాల కలయికగా ఆకట్టుకుంటోంది. మొత్తం 7o2 బెడ్‌రూమ్‌లతో, మినిమలిస్టిక్ ఇంటీరియర్ డిజైన్‌తో ఈ విల్లా ఎంతో ప్రశాంత వాతావరణాన్ని అందిస్తోంది. సముద్రం కనిపించే ఓపెన్ సిట్టింగ్ ఏరియా, డైనింగ్ స్పేస్ ఈ విల్లాకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఇక ఈ విల్లా ఖర్చు విషయానికి వస్తే, లగ్జరీ స్థాయికి తగ్గటగానే ధర కూడా భారీగానే ఉంది. మూడు రాత్రులకు సుమారు రూ.7.8 లక్షలు ఖర్చవుతుండగా, ఒక్క రాత్రికి దాదాపు రూ.2.6 లక్షలు వెచ్చించాల్సి వస్తోంది. ఈ ప్యాకేజీలో బ్రేక్‌ఫాస్ట్, విల్లా సర్వీసులు, హౌస్‌కీపింగ్, ఎయిర్‌పోర్ట్ ట్రాన్స్‌ఫర్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.విజయ్––రష్మికల వివాహం కూడా ప్రత్యేకంగా జరిగింది. తెలుగు, కొడవ సంప్రదాయాల కలయికగా నిర్వహించిన ఈ వేడుకకు సినీ, కుటుంబ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అనంతరం హై రాబాద్‌లో నిర్వహించారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla,
Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567